15-11-56

GOLKONDAPATRIKA
Hyderabad - Dn

సంపుటి 9 ... సంచిక 275
పేజీలు 4 ... వెల 0.1.0
హైదరాబాద్ ... గురువారం
15 — 11 — 1956

తెలంగాణాజాతీయదినపత్రిక

Estd 1925 Reg H 4.

గోలకొండపత్రిక

సంపాదకుడుఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

జనరల్ ఎన్నికల తేదీల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 14

వచ్చే జనరల్ ఎన్నికలకు తేదీలను నిర్ణయించే ప్రశ్నపై ప్రధాన ఎన్నికల కమీషనర్ నిన్న అఖిలభారత రాజకీయ పక్షాల ప్రతినిధులతో చర్చించారు- వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 2, 3 వారాలు పోలింగు జరగ వుండినని కాంగ్రెసుపార్టీ భావించినది. పి.ఎస్.పి. ఫిబ్రవరి 15 నుండి ఎన్నికలు జరగాలన్నది, మార్చి ద్వితీయార్థంలో ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టుపార్టీ పేర్కొన్నది- అయితే ఎట్టినిర్ణయమూ కైకొనబడలేదు-

ఈజిప్టు భూభాగంనుండి విదేశీ సైన్యం వెంటనే వైదొలగాలి

ఉద్రిక్తపరిస్థితిని హెచ్చరించడానికి పూనుకోవలదనిఅగ్రరాజ్యాలకువిజ్ఞప్తి

ప్రపంచ శాంతికి బాండుంగ్ సూత్రాలే శరణ్యమని వివరణ

కొలంబోరాజ్యాల ప్రధానమంత్రుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, నవం 14

ఈజిప్టు భూభాగంనుండి విదేశీ సైనికులందరూ ఉపసంహరించుకోబడాలనీ, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే పరిపూర్ణంగా అమలు జరపాలనీ కొలంబో రాజ్యాల ప్రధాన మంత్రులు నేడొక సంయుక్త ప్రకటనలో అభ్యర్థించారు.

ఇండియా, ఇండోనీషియా, బర్మా, సిలోన్ ప్రధానమంత్రులు ఈప్రకటనలో విదేశీసైన్యం ఈజిప్టునుండి యింకనూ ఉపసంహరించుకోనబడకపోవడంపట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.

దురాక్రమణకువూనుకొన్నఫ్రెంచి బ్రిటిష్ ప్రభుత్వాలు ఈజిప్టునుండి తమసైన్యాన్ని ఉపసంహరించుకోవడానికి విధించినగడువుల్ని వారువిమర్శించారు. ఆగడువులు జనరల్ అసెంబ్లీఉత్తర్వులకు వ్యతిరేకమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

హంగరీ పరిస్థితి

హంగరీ పరిస్థితి విషయాల్ని పరిశీలించి వెంటనే సోవియట్ సైన్యం హంగరీనుండి ఉపసంహరించుకోబడాలనీ, తమ భవిష్యత్తును నిర్ణయించుకొనే స్వేచ్ఛను హంగరీ ప్రజలకు విడువాలనీ ఆ ప్రకటన అభ్యర్థించినది- వియత్నాం దేశపు జోక్యమూ లేకుండా అక్కడ ప్రభుత్వం ఏర్పడాలని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ ప్రకటనపై డా॥ యు బాస్వే, భండారు నాయకే, జవహర్లాల్ నెహ్రూ, డా॥ అలీశాస్త్రీలతో నేడు సాయంత్రం సంతకాలు చేశారు.

హంగరీ, ఈజిప్టులకు సహాయాన్ని కలిగించడానికి ప్రధాన మంత్రులు అంగీకరించారు.

వివాదాల్ని ఎక్కువచేసి ఉద్రిక్తతను మరింత ఎక్కువచేసే ఎట్టిచర్యల్ని గైకొనరాదని వారుఅగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేశారు- అంతర్జాతీయ పరిస్థితి కొంతశాంతపడినా తిరిగివివాదాలు తలెత్తే ప్రమాదమున్నదని ప్రధానమంత్రులు పేర్కొన్నారు.

బలమైన దేశాలు నేటికీ బలహీనమైన దేశాలపై దురాక్రమణకుఉద్యమించి తమఆధిపత్యాన్ని చెలాయించడానికి ప్రయత్నించగలవనియిటీవలి సంఘటనలు నిరూపించినవని ఆ ప్రకటన పేర్కొన్నది.

కొందరు అల్జీరియా నాయకుల్ని అరెస్టుచేసిన ఫ్రెంచి ప్రభుత్వచర్యను ప్రధానులు ఖండించారు.

ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సులు దురాక్రమణకు దిగడం వలన తత్ఫలితాన్ని పునరుద్ధరించడానికని ప్రధానులు పేర్కొన్నారు. ఎక్కువ సైనికబలం లేని ఆసియా, ఆఫ్రికా దేశాలకు ఆచర్యకాల ప్రాముఖ్యంగలది.

ప్రపంచ శాంతికి ఏకైక మార్గం బాండుంగ్ సూత్రాలను ఆమోదించడమని ప్రధాన మంత్రులు పునరుద్ఘాటించారు. ఒకదేశపు సైన్యాల్ని మరో దేశంలోనిలబడడం, సైనికఒప్పందాల్ని రద్దుచేయాలని వారుపేర్కొన్నారు. ప్రపంచం పురోగమనంలో పడి ప్రజల జీవన స్థాయిని హెచ్చించడం వెనుకబడిన దేశాలలో వెంటనే జరగవలసి ఉన్నదని వారు పేర్కొన్నారు.

యుద్ధ ప్రమాదాన్ని తొలగించి దేశాలుపరస్పర సహకారాల్ని పెంపొందించడంలో సహకరించవలసిందిగా యితర దేశాల నాయకులు, ప్రజలకు ప్రధాన మంత్రులు విజ్ఞప్తి చేశారు.

కొలంబో రాజ్యాలు ఆర్థిక రంగంలో సమష్టిగా, సహకరించి తమదేశాలనీ, దానికి ఒకయంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రులు నిర్ణయించారు.

బాండుంగ్ దేశాలప్రధానమంత్రులూ నేడు ఉదయం పార్లమెంటు భవనంలోని వర్తాని వెరాండాలో, సాయంత్రం విదేశాంగశాఖ కార్యాలయంలోనూ సమావేశమైనారు.

బర్మా, సిలోన్ ప్రధాన మంత్రులు రేపు ఉదయం రంగూన్, కొలంబోలకు బయలుదేరి వెళ్ళిపోతున్నారు. ఇండోనీషియా ప్రధాని సుస్త్రోపర్తీతో చర్చలకు రేపు కరాచీకి బయలుదేరి వెడతున్నారు.

కత్తిపోట్లకు పూలవాని మృతి

సికింద్రాబాద్‌లో జరిగిన సంఘటన

సికింద్రాబాద్, నవం 14

ఫోటోమియ్యా అనబడు ఇస్మాయిల్ బన్సీలాల్‌పేట నివాసి పరేడ్ గ్రౌండ్స్‌వద్ద గత రాత్రి కత్తిపోట్లకు గురిఅయి నేటి ఉదయం కె-ఇ-ఎమ్-ఆస్పత్రిలో మరణించాడు. ఇతను పూల వ్యాపారి.

గత రాత్రి ఇస్మాయిల్, వకీల్ షరాఫుద్దీన్, అబ్దుల్‌హమీద్, రజాక్, జాఫర్, మొదలగు మిత్రులతో ఇంగ్లీషు సినిమాను చూచుటకు డ్రీమ్ ల్యాండ్‌కెళ్ళి ఉండెను. వీరంతా సినిమానుండి తిరిగివస్తుండగారజాక్, జాఫర్‌లు ఇతనితోకయ్యాపెట్టుకొని ఇస్మాయిల్‌ను వెన్నుమీద, పొట్టలోనుకత్తితోపొడిచిపారిపోయినారు. మిగతా మిత్రులు ఇతనిని కె-ఇ ఎమ్ ఆస్పత్రికి చేర్చారు. అక్కడ వైద్య చికిత్స జరిగినా ఇతను గాయాలకు లోనయి మరణించాడు.

మరణ సమయంలో డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుముందు ఇచ్చిన మరణవాంగ్మూలంలో కొంతకాలం క్రితం తన అన్నతో జగడం జరిగినట్టు తెలిపినాడు. తర్వాత బందనాయా జరిగినది. పోలీసులు ఈకేసు విషయమై దర్యాప్తు చేస్తున్నారు. మరణ కారకులైన రజాక్, జాఫర్‌ల ఆచూకీ తెలియరావడంలేదు-

ఆంధ్రప్రదేశ్ ఇండియా ధాన్యాగారం కాగలదు

నూతన రాష్ట్రాభివృద్ధికి అందరూ సహకరించాలని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

నూజివీడు, నవం 14

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, సహకారమంత్రి శ్రీసంజీవయ్య, స్థానిక స్వపరిపాలనా శాఖ మంత్రి శ్రీప్రభాకరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారలు నిన్న సాయంత్రం వెంకటగిరి రాజవంశంలో కట్టబడిన వారికి చెందిన స్వాగతం యివ్వబడింది-

వెంకటగిరి రాజాసాహెబ్ భూదానయజ్ఞ సమితికి 3000 ఎకరాల భూమిని విరాళమిచ్చినట్లు శ్రీఅల్లూరి ప్రకటించారు-

శ్రీసంజీవరెడ్డిగారు 2లక్షల మంది పాల్గొనిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తాము దోపిడీకి గురి అవుతున్నే భావంలో నున్న తెలంగాణ ప్రజలఅనుమానాలనూ, భయాలనూ తొలగించడం తమ ప్రభుత్వ కర్తవ్యమన్నారు- రాయలసీమ ప్రజలు కూడ మందు ఆదేవిధమైన భయాల్ని వెలిబుచ్చారనీ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన కొన్ని మాసాలవారి అనుమానాలు తొలగిపోయినవనీ ఆశపడినన్నారు.

తెలంగాణ ప్రజల న్యాయమైన కోరికల్ని తీర్చడానికి ప్రయత్నించవలసునని ఆయనన్నారు- కాంగ్రెసూ ప్రజలూ ఆమోదించిన సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణ ఆశయాన్ని సాధించడానికి తన ప్రభుత్వం తన పథకాల్ని కార్యక్రమాల్ని రూపొందించగలదని ముఖ్యమంత్రి అన్నారు. కొన్నిఇరిగేషన్ ప్రాజెక్టులు, హైడ్రో ఎలక్ట్రిక్ పథకాలను అమలు జరిపిన తరువాత ఆంధ్రప్రదేశ్ భారతదేశ ధాన్యాగారం కాగలదన్నారు-

తరువాత నాయకులంతా కాళహస్తికి వెళ్ళగా అక్కడ వారికి ఘన స్వాగతమివ్వబడింది. శ్రీ సంజీవరెడ్డి అక్కడొక సభలో ప్రసంగిస్తూ శ్రీ వెంకటేశ్వర, కాళహస్తీశ్వరుల ఆశీర్వాదాలు, ప్రజానహకారంతో తాను తనజీవిత సుదీర్ఘతను నిర్వహించగలనని, ఏ పార్టీ లేక వ్యక్తిపట్ల అభిమానం లేకుండా ఈ విస్తృత రాష్ట్రానికి సేవచేస్తానని ఆయనన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పుట్టుకోత్సవం చేసిన శ్రీ నెహ్రూ విధానాల్ని అనుసరించాలని ఆయన వర్గాలకు విజ్ఞప్తి చేశారు

మంత్రివర్గంలో శ్రీగోపాలరెడ్డి

మరోకరితో బాటు చేరగలరట

హైదరాబాద్, నవం 14

మాజీ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి గోపాలరెడ్డి మరోకరితో బాటు శ్రీసంజీవరెడ్డి మంత్రివర్గంలో చేరగలరని కలకత్తానుండి తిరిగి వచ్చిన నాయకుల ద్వారా తెలుస్తున్నది- ఆంధ్రనుండి మరో యిరువురు, తెలంగాణనుండి ఒకరిని తీసుకొనడం ద్వారా శ్రీసంజీవరెడ్డి మంత్రివర్గపు సంఖ్య 15కు పెరగవచ్చునని కూడ తెలుస్తున్నది- మరికొందరు ఉపమంత్రులు కూడ నియమించబడుతుకాబోలు-

(యు- పి- బి)

లోకసభకు 4గురి రాజీనామా

న్యూఢిల్లీ, నవంబర్ 14

లోకసభ సభ్యులు శ్రీ ఎస్. నిజలింగప్ప, రాజేంద్ర నారాయణసింగ్ దేవ్, గిరిధరభాయి, డా॥ నటవర్ సింగ్ తమ సభ్యత్వాలకు రాజీనామా లిచ్చినట్లు స్పీకర్ శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగార్ నేడు ప్రకటించారు.

మైసూరు ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడినందుకు శ్రీ నిజలింగప్పరాజీనామాచేశారు- మిగిలిన ముగ్గురు సభ్యులూ ఒరిస్సానుండి ఎన్నికైనారు-

రాజస్థాన్ సభ్యుడు శ్రీ భవానీ సింగ్ అస్తమయానికి సభ్యులిరువురు నిమంత్రులు మౌనం వహించారు-

దోమలగూడా శిశుసంక్షేమ కేంద్రం

గవర్నర్ త్రివేదీ ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 14

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ సి-ఎం-త్రివేదీనేడు దోమలగూడా బాలల సంక్షేమ కేంద్రమునకు ప్రారంభోత్సవంచేశారు-ఇదివరదిట్ నెహ్రూకు 67 వ జన్మదినోత్సవంతో అనుబంధించబడిన బాలలదినోత్సవముగా కొనియాడింది- ఈకేంద్రము శిశుసంక్షేమపక్షమున ఇండియన్ కౌన్సిల్ చే నడుపబడుచుండి-

నూతన రాష్ట్రావతరణానంతరము బాలలకు దర్శనమిచ్చిన శ్రీత్రివేదీ ప్రసంగమువినుటకు సుమారు10,000 బాలలు ఎగ్జిబిషన్ థియేటర్‌లో సమావిష్టులయ్యారు-

ఈసందర్భంలో శ్రీ సంగిస్తూ గవర్నర్ త్రివేది శిశుసంక్షేమవిషయమున ఇండియన్ కౌన్సిల్‌సభ్యులుగా తమ్మకోరాము చేర్పుకొనుటకు ఒప్పుకొన్నారు రు- 2 పాట్నా రుసుముచెల్లించుటమూ కాను మెచ్చుకుంటానన్నారు- శిశుసంక్షేమ కార్యక్రమము దీనివల్ల ప్రోత్సహింపబడుతుందన్నారు- బాలలే తమ భవిష్యజాతీయము, అనాథులనన్నీ ఈ గొప్పదేశమునకు ఉత్తమపౌరులుగా తయారయ్యే పద్ధతిగా ఈబాలలు పోషింపబడేట్లుగా చూడడము జాతి విధియని శ్రీత్రివేదీపలకాణించారు-

పురోగామిగా ఉన్న ప్రతిదేశములోను ప్రభుత్వమున ప్రధానప్రాముఖ్యము బాలల విషయమునకే ఇవ్వబడినదనిన్ని స్వాతంత్ర్య ప్రాప్తి అనంతరము భరత ఖండమున కూడ శ్రద్ధతో తమ ప్రాముఖ్యము పరిగణింపబడుచున్నందుకు తాము ఆనందించినట్లు త్రివేది పలికారు-

బాలల విషయమున భారత ప్రధాని ప్రేమాదరములనుప్రస్తావించి శ్రీ నెహ్రూ ఆశయసిద్ధి కోసము సత్పౌరులక్షణముల కృషికై బాలలు చిన్నతనం నుంచి పూనుకోవాలనీ, సమష్టికృషిని అభ్యసించి మాతృదేశానికి శోభను చేకూర్చాలనీ త్రివేదీ అన్నారు- కల్నల్ కె.ఎన్.కాట్జు) శిశుసంక్షేమ భారత కౌన్సిల్ అధ్యక్షుడు గవర్నరుకు స్వాగత మిచ్చి సభా ప్రాముఖ్యమును వివరించారు.

బాలవిశోద కార్యక్రమానంతరం ఈ ఉత్సవము జైహింద్, జాతీయగీతాలతో ముగింపబడినది-

(యు-పి-బి)

హెల్తు మ్యూజియం

హైదరాబాద్, నవం 14

పబ్లిక్ గార్డెన్స్ లోగల ఆరోగ్య ప్రదర్శనశాలను 1956 అక్టోబర్ నెలలో దాదాపు 39080 మంది ప్రజలు సందర్శించారు.

శ్రీ కిషన్ పిటీషన్ త్రోసివేత

హైదరాబాద్ హైకోర్టుచే

హైదరాబాద్, నవం 14

రాష్ట్రాల పునర్నిర్మాణ చట్టం హైదరాబాద్ రాష్ట్ర విభజనను నవాలు చేస్తూ బారిష్టర్ శ్రీ కిషన్ పెట్టుకొన్న రిట్ దరఖాస్తును ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, న్యాయమూర్తి కబీర్ హుసేన్‌లతో కూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు త్రోసివేసింది.

హైదరాబాద్ రాష్ట్రం అనేది యిప్పుడు లేదనీ, లేని ప్రాంతం విషయమై తాము రిట్‌ను జారీ చేయలేమనీ న్యాయమూర్తులుపేర్కొన్నారు.

పూర్వ హైదరాబాద్ ప్రభుత్వం, మంత్రులు పి. సి. సి. అధ్యక్షులు పర్సులకు జీతనష్టలిగేవిధంగా రాష్ట్ర విభజనను జరిపించారనీ, ఆ విభజన జరగకుండా ఉత్తర్వు జారీచేయాలనీ కోరుతూ రాజ్యాంగంలోని 226 వ ఆర్టికల్ క్రింద 14వ సెప్టెంబర్ 25వ తేదిన హాయిదరాబాద్ హైకోర్టులో బారిష్టర్ శ్రీకిషన్ దరఖాస్తు దాఖలు చేశారు.

నూతన అవకాశము

మా నూతన మెర్సిడెస్ బెంజ్ ట్రక్కుల ద్వారా మీ వస్తువులను చిన్న పార్సిళ్ళను బొంబాయి పూనా, షోలాపూర్ మరియు విజయవాడలకు ఇప్పుడు సురక్షితముగా పంపవచ్చును.

మెట్రో ట్రాన్స్‌పోర్టు కంపెనీ

వ్యాపార వస్తువుల రవాణాదారులు

నిజాంపాహిరోడ్, హైదరాబాద్- (ద)

బ్రాంచీలు:

స్వస్తిక్ బిల్డింగ్స్
కర్నాక్ బందర్ రోడ్
బొంబాయి-1

కస్తూరిబాయ్ మార్కెట్
షోలాపూర్

కెనాల్ రోడ్
విజయవాడ.

బలహీన రాజ్యాలపై అగ్ర రాజ్యాల దురాక్రమణ

నిరోధించడానికి చిన్న దేశాలన్నీ ఏకం కావాలని ముగ్గురుప్రధానుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవం 14

అంతర్జాతీయ న్యాయశాస్త్రం అడవిపాలు కాకుండా నిరోధించడానికిగాను చిన్న దేశాలన్నీ ఏకంకావాలని ఇండోనీషియా, బర్మా, సిలోన్ ప్రధానమంత్రులు నేడు భారత పార్లమెంటు సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ అభ్యర్థించారు.

శ్రీ నెహ్రూతో కలసి పార్లమెంటు సెంట్రల్ హాలుకు ఆ నాయకులు రాగా సభ్యులుహర్షధ్వానాలుచేశారు స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ వారిని లోపలికి తీసుకొని వెళ్ళారు.

ఇండోనీషియా ప్రధాని అలీ శాస్త్రీమిశోతో ప్రసంగిస్తూ ఆసియా ఆఫ్రికా దేశాల రెండవ సమావేశం జరగవలసిన సమయం వచ్చినదని అన్నారు- బాండుంగ్‌మహాసభ ఫలితంగా ఈదేశాలు చాల బలపడినవని ఆయనన్నారు. ఈ దేశాలు బాండుంగు మహాసభతీర్మానించినసూత్రాలకు కట్టుబడి వాటి అమలుకు పనికృషంగానుచేస్తూ, ఐక్యరాజ్యసమితి నియమావళికి కట్టుబడినంతకాలం అనంతర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదన్నారు.

సమితి భద్రతామండలి శాశ్వత సభ్యత్వంకలిగినరెండుదేశాలు సమితి సభ్యత్వంగల మరోదేశం ఈజిప్టుపై దురాక్రమణకు పూనుకోవడం అనేక దేశాల విశ్వాసాన్ని సడలించి, అసమాన వాతావరణాన్ని హెచ్చించినదన్నారు. అగ్రరాజ్యాలు తమ యిష్టమైనట్లు వర్తిస్తే ప్రపంచం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు-

ఇండియా, ఇండోనీషియాల మధ్య మైత్రిని ప్రస్తావించి ఈమైత్రి యింకనూ పెంపొందగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

బర్మాప్రధాని యుబాస్వే బర్మా భాషలో ప్రసంగిస్తూ బలమయిన దేశాలు, బలహీన దేశాలను తమ తూటా బిరాలని పట్టుపడితే శాంతిగాని, స్వాతంత్ర్యగానంగలవజాలవన్నారు మిలటరీ ఒప్పందాలు, పలపక్షత్వం మన్నవనని కొనసాగినంతకాలం యుద్ధప్రమాదం ఉంటుందని అన్నారు

ఆసియా దేశాలు- ముఖ్యంగా కొలంబో దేశాలలో నన్నిహిత ఆర్థిక సహకారం అవసరమని ఆయన అన్నారు.

సిలోన్ ప్రధాని భండారునాయకే ప్రసంగిస్తూ కొన్ని లోపాలున్నా ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రభుత్వం ఉత్తమమయిన దన్నారు. అనుసరణాలంతో పార్లమెంటరీ విధానం దక్కనిదన్నారు-

మెజారిటీపార్టీ మొత్తం దేశవ్యవహారాలపై కంట్రోలును కలిగి ఉండరాదన్నారు. పార్టీ ప్రమేయము లేకుండా అందరు సభ్యులూ ప్రభుత్వంలో ఉండాలన్నారు.

శ్రీ నెహ్రూ శాంతిదూత అనీ, నవ ఆసియా-- నిజానికి నవప్రపంచ నిర్మాతని ఆయన అన్నారు- సిలోన్ ఆయనతోకలసి పురోగమించగలదని అన్నారు.

ముర్రార్జీ దేశాయ్

కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, నవం 14

శ్రీమురార్జీ దేశాయ్ నేడుకేంద్ర మంత్రిగాప్రమాణ స్వీకారంగావించినట్లు మంత్రివర్గ సెక్రటేరియట్ ప్రకటన తెలియచేస్తున్నది..

ఆయన భారీపరిశ్రమలు, వాణిజ్య, వినియోగపరిశ్రమల మంత్రిగా ఉంటారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్, నవం14

ప్రారంభం	34.21
ముగింపు	34.22

బాధపడు సహోదరీ మనులకు బుద్ధిమతి

సమస్త జనుల క్షేమానికు

ఆనందసుధ

15రోజులకు 8ఔ॥ రు. 3-0-0

స్త్రీల ఆనందానికి
స్త్రీసుధ

నెలకు 1 బుడ్డి రు. 4-0-0

శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి గారి సన్నిధి రాజమండ్రి

శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి గారి సన్నిధి రాజమండ్రి

మా యొక్క సమస్త ఆయుర్వేద ఔషధములు పేటెంటు మందులు, గ్రంథములు- సికింద్రాబాద్ జనరల్ బజార్ యందు గల మా బ్రాంచిలో లభించగలవు.

నైజాము రాష్ట్రమందు ఏజన్సీలను కోరు వారు మాకువ్రాసినచో తగుసౌకర్యములతో అట్టి ఏర్పాట్లు చేయ గలము.

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికోత్సవాలు

కార్యాచరణ సంఘం ఏర్పాటు

హైద్రాబాద్, నవం 13

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికోత్సవాన్ని జరుపుటకై ఉస్మానియావిశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల విద్యార్థులు సన్నాహాలుచేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ లెక్చరర్ టి. వి. సుధాకర్‌రావు అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయబడినది. ఈ కమిటీలోని మిగతావారు వీరు:- ఎమ్ రఘురామారావు లెక్చరర్, న్యూసెన్స్ కాలేజి(గోల్కొండ) సి-హెచ్ శాస్త్రయ్య (స్థానిక కార్యదర్శి), జి. అన్నాధరావు (ఆర్థిక కార్యదర్శి), మిస్-జి పీలా (వినోద కార్యదర్శి), జె బాబారెడ్డి (ప్రచార కార్యదర్శి), కె. రామకృష్ణారెడ్డి, ఆర్. లక్ష్మారెడ్డి, వి. బల్వంత్‌రెడ్డి, కె. ఆనందరావు, మిస్ డి. సత్యవతి సభ్యులు.

నమితిలో చైనాసభ్యత్వం

భారత ప్రభుత్వ అభ్యర్థన

న్యూయార్క్, నవంబర్ 13

నమితిసభ్యత్వ రాజ్యాంగ చైనాను స్వీకరించాలని నమితి సర్వసభ్య సమావేశంలో ఈవిషయం చర్చకు పెట్టబడాలని భారతదేశం కోరినది.

చైనా ప్రజలపక్షాన ప్రాతినిధ్యం వహింపగలది- చైనాప్రజా రిపబ్లికే నన నమితి ప్రధానకార్యదర్శికి పంపిన మెమొరాండంలో భారతదేశం కోరినది.

డాక్టర్ జాకిర్ హుసేన్

కొత్తఢిల్లీ, నవంబర్ 14

అలీఘర్ విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ జాకిర్ హుసేన్ యునెస్కో కార్యవర్గ బోర్డు సభ్యులుగా ఎన్నికయినారు. వీరు పార్లమెంటు సభ్యుల గూడా. డాక్టర్ హుసేన్‌కు 63 ఓట్లువచ్చినవి.

మదీనా దర్బార్ బత్తి

నెం. 8.

దక్షిణభారతమున ప్రతి గృహములో ఉపయోగించ బడుచున్నవి.

ప్రతిచోట దొరుకును.

K. P.

నేడు, సా॥ 2-30 గం॥ మ్యూటిని.

ఆర్. ఆర్. పిక్చర్స్ వారి

"గులేబకావళి"

(తెలుగు కామెంట్రీ)

కా॥ ఎమ్. ఆర్. రామచంద్రం, టి. ఆర్. రాజకుమారి,

కమల్ టాకీస్

చాదర్ ఘాట్.

తక్కువ రేట్లైనప్పటికీ చూడబడును

ఉచితే బహుమానం!

డు. నం 501 తలనూని ఉపయోగించు వారిజుట్టు విరివిగా పొడుగుగాను అందముగా తమ్మెదవలెయుండగానుం.

ఒక్క సీసా రు. 2-8-0; 3 సీసాలు రు. 6-8-0 ఒక్క బాటిలు కొంటే 15 నం॥ గ్యారంటీ. రిప్పు వాచి, ఒక కొత్తబంగారు పుంగరం బహుమానం, 3 సీసాలు ఒక్కసారి కొంటే నాల్గు రిస్టువాచీలు, 4 పుంగరాలు బహుమానం. ఇందులో విదేశపదార్థమున్నా ధర వాపసు.

Saniyasi Ayurvedic Pharmacy.

(GPH) P. B. 1397 Delhi,

కాలాచార్లు తమ అడ్రెస్ ఇంగ్లీషులో వ్రాయాలి

శుక్లపక్ష॥ కార్తిక శు॥ ౧౨ శు 3 2 రేవ రా. 2.30 శు. వ. 2-11 మొ॥ 3 49 వరకు. కులసీవివాహః చాతుర్మాస్యవ్రత సమాప్తి.

నమత

ఇరవైయారు సద్గుణాలందు ఇరవై అయిదు వున్ననూ వెనకనుండి ఆహంకారము ప్రవేశించినచో ఆ సద్గుణరాశి నిష్ఫలమగును. అందువలన ఇరవై ఆరవ సద్గుణము నమ్రత అవసరం. అది లేకున్నచో జయము పరాజయము కావచ్చును.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 నవంబర్ 15

గురువారము

వరిపంట-అధికఉత్పత్తి

ఈవారము మన దేశములో కొన్ని అతిముఖ్యమైన సమావేశాలు జరిగినవి. వీనిలో కలకత్తా నగరమున జరిగిన అంతర్జాతీయ బియ్యము సంఘముయొక్క అయిదవ వార్షిక సమావేశము అతి ప్రధానమైనది. మన దేశముయొక్క ప్రస్తుత అవసరాల దృష్ట్యాకూడ దీని యొక్క ప్రాధాన్యము మిక్కిలి అతిశయించుచున్నది. ఈ సమావేశములో ప్రపంచమునందలి పదునారు దేశాల ప్రతినిధులు పాల్గొనినారు.

ఆసియాదేశాలకు మరియు ప్రాచ్య ఖండములోని దేశాలకు బియ్యమే ప్రధానమైన ఆహారముగా నున్నది. మన దేశముయొక్క పరిస్థితులను గమనించినప్పుడు మొత్తము ప్రపంచములో వరిపంట కొరకు సేద్యము చేయబడుచున్న భూమిలో నాలుగవభాగము భూమియందు మన దేశములో వరిపంట పండించుట జరుగుచున్నది. అయితే మన దేశములో వరిపంటయొక్క ఉత్పత్తిమాత్రము విస్తీర్ణానికి తగినంతగాలేదని స్పష్టమగుచున్నది. దేశములో ప్రధాన ఆహారము బియ్యమైనప్పటికిని మొత్తము ప్రపంచములో వరిపంట పండించుభూమిలో నాలుగవ వంతు భూమి మన దేశములో నున్నప్పటికిని, యింకను మన దేశము బియ్యముకొరకు స్వయంసమృద్ధము కాలేదు. ఇతర దేశాలనుండి బియ్యము దిగుమతి చేసికొనవలసిన పరిస్థితి యేర్పడుచున్నది. అందుచేత మన దేశములో వరిపంటను అధికముగా ఉత్పత్తి చేయవలసిన ఆవశ్యకత కనుపించుచున్నది.

గడచిన కొన్ని సంవత్సరాలలో మన దేశమున వరిపంట కొరకు ఆధునిక విధానాలు అవలంబింపబడుట ప్రారంభమైనది ఎరువుల ఉపయోగము కూడ మునుపటికన్న యెక్కువగా జరుగుచున్నది. అయినప్పటికిని మన అవసరాలకు తగినంతపంట యింకను మనం పండించలేక పోవుచున్నాము. మనము వరిపంటకు కావలసిన నీటికొరకు ఎక్కువగా వర్షముపైన ఆధారపడవలసి వచ్చుచున్నది. మనం సాధారణంగా అతివృష్టి, అనావృష్టి, అకాల వృష్టికి సంబంధించిన సమస్యలను యెదుర్కొనవలసి వచ్చుచున్నది. మన దేశములో సంతృప్తికరముగా పంటలు పండకపోవుటకు యిది యొక ముఖ్యకారణము. నదీజలాలను సంపూర్ణముగా పంట కొరకు ఉపయోగించుకొనుట జరుగుటలేదు. గడచిన పదినంవత్సరాలలో నదీ జలాలను పంటల కొరకు సక్రమముగా వినియోగించుకొను నిమిత్తము కొన్ని ప్రాజెక్టుల నిర్మాణము జరిగినది. ఇటువంటివానిలో భాక్రానంగల్, దామోదరలోయ ప్రాజెక్టులతో పాటు మన రాష్ట్రమునందలి తుంగభద్ర ముఖ్యమైనది. నాగార్జున సాగర్ ప్రాజక్టుపని ప్రారంభమైనది. గోదావరీ నదీ జలాలను మనము సంపూర్ణముగా ఉపయోగించుకొనవలసి యున్నది. ఇవన్నియును జరిగినప్పుడు మన దేశములోని వరిపంట ఉత్పత్తి చాలయెక్కువ కాగలదని చెప్పవచ్చును.

ఈ సంవత్సరము తెలంగాణమున నకాలమున వర్షాలు పడలేదు. ఆలస్యముగా అతివృష్టి జరిగినది. తత్ఫలితంగా కొన్ని చెరువులు తెగిపోయి పంటకు నష్టముకలుగుట జరిగినది. మరికొన్ని ప్రాంతాలలో పురుగులు మరియు రోగాల వలన పంట నష్టమగుట జరిగినది. వీనిని నివారించుటకు సమర్థవంతమైన నూతన విధానాలను కనుగొనవలసి యున్నది. బియ్యపు పంటను యెక్కువచేయుటకొరకు క్రొత్త విధానాలను పరిశోధించవలసి యున్నదని కలకత్తాలో జరిగిన బియ్యము సంఘమువారు తీర్మానించి యున్నారు. ఆసియా దేశాలకు విశేషించి భారత దేశానికి వరిపంటయొక్క అధిక ఉత్పత్తి అతి ప్రధానమైన సమస్య.

ఈజిప్టుకు రష్యా సైనికులు రాలేదు

లండన్, నవంబర్ 13

సోవియట్ స్వచ్ఛంద సేవకు లెవరూ ఇంతవరకూ ఈజిప్టుకు పయనం చేయకూడదని ముఖ్యప్రాచ్యం ప్రయాణమైనట్లు తాము విశ్వసించుచున్నదని ఇక్కడి ప్రభుత్వ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు విలేకరులకు తెలియజేశారు. అలా పంపించడం మిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శి నేరుగా కూడ ఆ ప్రతినిధి ఉద్ఘాటించారు.

నెహ్రూ జనదినం

శ్రీనగర్ బాలల జేజేలు

శ్రీనగర్, నవంబర్ 14

నేటి ఉదయం అత్యంత ఉత్సాహముతో కాశ్మీర్ బాలలు చాచా నెహ్రూ జన్మదినోత్సవాన్ని జరుపుకొన్నారు. వేలకొద్దీ పిల్లలు ఇక్కడ ఆట స్థలంలో గుమిగూడారు. అక్కడ సామూహిక డ్రిల్లు మరియు కిండర్ గార్డెన్ ప్రదర్శన జరుపబడినది. తత్పశ్చాత్ మిఠాయి పంచబడినది.

ఇంజనీరింగ్ సాంకేతిక కళాశాల

స్థాపనకై మీర్ అక్బరలీఖాన్ భూరి విరాళం

హైద్రాబాద్, నవం 14

మీర్ అక్బర్ అలీఖాన్ ఎం. పి- కారెట్‌లా 50 కేల రూపాయలన్న అంబర్‌పేటలో పిడు ఎకరాల భూమిని హైద్రాబాదు నగరంలో స్వయం సంపూర్ణమైన ఇంజనీరింగ్ మరియు సాంకేతికకళాశాలస్థాపనకై ప్రధానమంత్రి 67వ జన్మదినోత్సవ సందర్భములో విరాళంగా ఇచ్చుటకు నిర్ణయించినారు. కళాశాల స్థాపనకై త్వరలో ట్రస్టీలబోర్డు ఒకటి ఏర్పరచబడగలదు.

ప్రస్తుతము ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నగరమగు హైద్రాబాద్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయము ఒక ఇంజనీరింగ్ కళాశాలను నిర్వహిస్తున్నది. ప్రభుత్వముచే ఒక సాంకేతిక కళాశాల నడుపబడుచున్నది మీర్ అక్బర్ అలీఖాన్ భూరి విరాళము నేటి తరమునకు అత్యావశ్యకమైన సాంకేతికవిద్యకు విస్తృతావకాశములు కలిగింపగలదని భావింపవచ్చును.

నెహ్రూకు యునెస్కో జన్మదిన అభినందనలు

న్యూఢిల్లీ, నవంబరు 14

యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్ 16వ సర్వసభ్య సమావేశంలో నేటి ఉదయం హర్షధ్వానాలమధ్య ప్రధాని 67వ జన్మదినోత్సవ సందర్భంలో అభినందనల సందేశాన్ని పంపాలన్న సోవియట్ ప్రతినిధి సూచన ఆమోదింపబడినది.

సభ తన కార్యకలాపాల ప్రారంభించేముందుగా సోవియట్ ప్రతినిధి వర్గ నాయకుడువ్లాడిమిర్ ఎలాంతిమోవ్ భారతదేశ అభివృద్ధికి ఇతర దేశాలతోశాంతియుత సాంస్కృతిక సంబంధాల పరిపోషిస్తున్న ప్రధాని నెహ్రూ జన్మదినం నేడని వారికి యునెస్కో తరఫున శుభాకాంక్షల అందచేయాలని కోరినారు. సభాధ్యక్షులయిన జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ప్రతినిధి వీరప్రతిపాదనను ఆమోదించి అభినందన సందేశాన్ని పంపుతున్నటుల ప్రకటించారు.

అఖిలభారత హిందూమహాసభ

నూతన కార్యవర్గం ఎన్నిక

జోధ్‌పూర్, నవంబర్ 14

అఖిలభారత హిందూమహాసభ వార్షిక సమావేశం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనడంతో ఇక్కడ సమాప్తమైనది. వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

అధ్యక్షులు ఎన్ సి. ఛటర్జీ కార్యదర్శి వి.జి దేశ్‌పాండే ఉపాధ్యక్షులు మహంత దిగ్విజయ్ ప్రొఫెసర్ రామ్‌సింగ్ (ఢిల్లీ) భాగీరథ్ మోహతా (కలకత్తా) కెప్టెన్ శేఖర్ చంద్రి (అమృతసర్) దేవేంద్రనాథ్ ముఖర్జీ (కలకత్తా) డా॥ ఎన్-బి-భూరే(నాగ్‌పూర్) కోశాధికారి సేఠ్ బిమల్ చంద్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రిజ్ నారాయణ్ బ్రిజేష్ జోషల్ సెక్రెటరీ హెచ్.బి. భిడే (పూనా) వివిధ రాష్ట్రాలనుండి 25 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడినారు.

మల్లయుద్ధ పోటీలు

మెదక్, 14-11-56

మెదక్ నగరములో నేటి 18-11 56 నాడు మధ్యాహ్నం 3 గంటలకు ప్రాథమిక పాఠశాల ప్రక్క మైదానములో శ్రీ ఆర్. నరసింహారెడ్డి జిల్లాకాంగ్రెసు కార్యదర్శిగారి అధ్యక్షతన పేరుగాంచినమల్లులు శ్రీ పత్రి మల్లు, శ్రీ జి రాజప్ప, శ్రీ గప్పా మల్లు మహిళ్వాన్‌లతో మెదక్ నగర నివాసియగు శ్రీ లక్ష్మణ్ పహిల్వాన్ పోటీ జరుపుదురు.

మరియు ఇట్టి ప్రదర్శనములో పాల్గొనే మల్లులు 17-11-56 నాటి వరకు శ్రీ కార్యదర్శిగారితో సంప్రదించి పాల్గొనవలెను.

భారతీయసంస్కృతి

సహన సామరస్యములే సంకేతములని వివరణ

హైద్రాబాదు, నవం 14

కాచర్‌ఘాట్ కళాశాల తెలుగు సారస్వతసమితి వారిచే ది.10-11-56 శనివారం సాయంత్రం 6 గంటలకు ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవము జరుపబడినది. ఉత్సవమునకు శ్రీ గిడుగు సీతాపతిగారు అధ్యక్షతవహించినారు.

రాజకీయ కారణాలచేత చేకూరిన రాజ్యం ఒక్కటయిన సందర్భాన ఇటువంటి ఉత్సవము జరుపడము ప్రశస్తమైన విషయమని శ్రీ సీతాపతిగారు తమ అధ్యక్షోపన్యాసములో ఉద్ఘాటించినారు. మన అభ్యుదయానికి ఇంకా ఎక్కువ విశదతతో శ్రమించవలసిన అవసరాన్ని తెలుపుకూ మన రాష్ట్రానికి విద్యార్థులకూ శుభాకాంక్షల నందచేస్తూ తమ అధ్యక్షోపన్యాసాన్ని ముగించినారు.

సీతాపతిగారిని పరిచయంచేస్తూ వారిక్కడి వారికి కొత్తవాదియని, ఆంధ్రప్రదేశ్ అవతరణతో నక లాంధ్రులకుభవ్య సౌధధ్వాలు స్థిరతరం కాగలవని శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు తమ ప్రారంభోపన్యాసంలోనుడివినారు. కొద్దిరోజుల క్రిందటికి ఇప్పటికి వాతావరణం మారింది. ఇప్పుడు విద్యార్థులుఅదృష్టవంతులు. ఈ విధంగా ఉత్సవాలు జరిపి పెద్దలను ఆహ్వానించడం మంచిది. తెలుగువారికి ఇట్టి అదృష్టం కొద్ది రోజులక్రిందట వుండేదికాదు అని లక్ష్మణశాస్త్రిగారు తమ ఉపన్యాసంలో వివరించినారు. తరువాత శ్రీ వేటూరి ఆనందమూర్తిగారు ప్రసంగిస్తూ భారతీయతయే ఆంధ్రత్వమున- ఆంధ్రత్వమే భారతీయతలో - గోచరిస్తుంది. మనము ముందు భారతీయులమ. తరువాతఆంధ్రులమ. విశేషించి నఆంధ్రప్రదేశము భారతదేశాంతర్భాగము. ఇట్టి భావము అందరిలో రావలయును. ఉన్నతమైన భారతీయ సంస్కృతికి సహన సామరస్యములే సంకేతములు ఇదే మానవజాతికి కావలసిన సంస్కృతి భారతీయ సంస్కృతియే పుంజీభవించి భారతీయ సాహిత్యమైనదో లేక భారతీయ సాహిత్యమే భారతీయ జనన్తత్వమును తీర్చిదిద్దినదో! రామాయణం మనసీతిశాస్త్రం, భారతంమన జాతిదరిద్ర భాగవతం మన భక్తి కోశం అవి చదువుకొంటే మనమొక నీతితోను, జాతిగాను, భక్తితోను జీవించగల్గుతున్నాము. ఆంధ్రులు కూడా వాటిని అనుసరించి అనువర్తించుకుంటూనే వస్తున్నారు. ఆంధ్రులకి కావ్యములతో పరిచయము చాలా కాలమునుండేవున్నది. రామాయణం కుటుంబనీతిని భారతం సంఘనీతిని భాగవతం జగన్నీతిని బోధిస్తున్నవి. ఆంధ్రప్రదేశంలో ఒక గడ్డపై కారణాంతరాలవల్ల దీనిని విస్మరించడం జరిగినా తెలంగాణాలో తత్సంస్కార సూచకములుగా సౌందర్యము, భక్తిశ్రద్ధలు, విశ్వాసము నీతి నిజాయితీ ఇత్యాది సద్గుణముల వికాసము గోచరిస్తున్నవి. దీనిని ఆంధ్రులందరు గుర్తించి అభ్యుదయం చెందవలెనని ఉద్బోధిస్తూ ఆనంద మూర్తిగారు తమ ఉపన్యాసాన్ని ముగించారు.

ఉపన్యాసకుల పిదప గోపాలరావు, కుమారి తారలచే నృత్య ప్రదర్శనములు జరిగినవి. గీతాంజలి పిదప కళాశాల తెలుగువిద్యార్థులచే 'కళావరుణాకి' అను ఏకాంకిక అప్పారావుగారి దర్శకత్వమున ఆనంద మూర్తిగారి పర్యవేక్షణతో ప్రదర్శించబడినది. పిదప ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భములో జరిగిన పోటీలలో గెలిచిన వారికి ఆనంద మూర్తిగారిచే సమితికి సమర్పించబడిన గ్రంథములు సీతాపతిగారిచే బహూకరింపబడినవి. తరువాత కార్యదర్శి కృతజ్ఞతావందనములతో విజయవంతముగా ఉత్సవము ముగిసినది.

ధన్వంతరీ దినోత్సవం

హైద్రాబాద్, నవంబర్ 14

విద్యానాథ ఆయుర్వేద భవనం ప్రకాశగిర్జీ కోఠిలో నవంబర్ 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు ధన్వంతరీ దినమును జరుపగలదు. డాక్టర్ రామానుజస్వామిగారు ఈసందర్భములో జరిగే సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. హైద్రాబాద్ మేయర్ కిషన్‌లాల్ శ్రీకారంచిస్తారు సమావేశాన్ని-గవిరాజ్ పురుషోత్తమ్ దేవ్ పండిత్ వారికృష్ణశర్మ జి- బి. శాస్త్రి మున్నగువారు ప్రసంగిస్తారు.

శ్రీనెహ్రూ జన్మదినోత్సవ కోలాహలం

న్యూఢిల్లీ, నవంబర్ 14

ప్రధానినెహ్రూ జన్మదినోత్సవంలో పాల్గొనడానికి వారిరెంటబర్మా, ఇండోనేషియా, సింహళ ప్రధానులు జాతీయ స్టేడియంకువచ్చి అక్కడ జరుగు కార్యక్రమాలను తిలకించారు.

ఒక్క జాతీయ స్టేడియంలోతప్ప ఇతర ప్రదేశాలలో తమ జన్మదినోత్సవాన్ని జరిపించరాదని శ్రీ నెహ్రూ ఇంతకు పూర్వం తెలియజేసిన సంగతి మా పాఠకులకు విదితమే! జాతీయ స్టేడియంలో పిల్లల కార్య నిర్వాహక సంఘం తక్షోవ చాచా నెహ్రూను బాల బాలికలు పుష్పమాలా లంకృతుని చేశారు. చాచా నెహ్రూ అనంతరం దీపులో స్టేడియం ఆవరణలో బాలుర జయజయ ధ్వానాల మధ్య విహరించారు- "చాచా నెహ్రూ జిందాబాద్" అన్న ఉచ్చైస్వర ధ్వానాలు స్టేడియం మారు మూలలా ప్రతిధ్వనించాయి. పిల్లలు శ్రీనెహ్రూ పైపుష్ప వృష్టిని కురిపించారు.

శ్రీనెహ్రూ ఉపన్యాసనేపథ్యనుండి శాంతి, సౌభ్రాతృత్వం, స్వాతంత్ర్యాలకు చిహ్నమైన ధవళకపోతాన్ని నింగిపై విడిచినారు- బాలబాలికలు 67 కపోతాలను చాచా నెహ్రూ వయస్సుకు చిహ్నంగా నింగిపై ఎగురవేశారు. కొందరు బాలురు టపాకాయలు పేల్చి బెలూన్లు ఎగురవేశారు. భారత వైమానిక దళానికి చెందిన విమాన మొకటి స్టేడియంపై విహరించింది-

శ్రీ నెహ్రూకు పిల్లలు మార్చ్ పాస్టుద్వారా సైనిక వందనం అర్పించారు- కొద్దిపాటి వ్యాయామ కళల వాద్య గీతాలు, బృంద గానాలు, జానపద నృత్యాలు పాడబడినవి-

తదనంతరం శ్రీ నెహ్రూ లేచి, నేను మిమ్మల్ని హార్దికంగా ప్రేమిస్తూ, ఆశీర్వదిస్తున్నాను- జయహింద్" అని అంటూ స్టేడియం ప్రేక్షకుల వాతావరణంనుండి గజబిజి లోకంలో పడ్డారు.

సోషలిస్టుపార్టీకి ఎన్నికల గుర్తులేదు

ప్రభుత్వ నిరాకరణ కారణ రహితం

న్యూఢిల్లీ, నవంబర్ 13

నేడు లోకసభలో శ్రీ సురేశ్ చంద్ర మిశ్రా (సోషలిస్టు-బిహార్) చేత ప్రవేశపెట్టబడిన వాయిదా తీర్మానాన్ని లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ త్రోసివేశారు.

పై వాయిదా తీర్మానానుసారం కేంద్ర ఎన్నికలసంఘం బిహార్ సోషలిస్టుపార్టీని రాష్ట్ర పార్టీగా గుర్తించడానికి నిరాకరించబడిన కారణాలు సభలో దర్శించబడాలని శ్రీ మిశ్రా అభ్యర్థించారు. ఒక రాజకీయ పార్టీకి ఉండవలసిన లక్షణాలన్నీ బిహార్ సోషలిస్టు పార్టీకిఉన్నా ఆ పార్టీకి ప్రభుత్వం ఎన్నికలగుర్తు ఇవ్వకపోవడానికగల కారణాలను ఋజువు చేయవలసిందని శ్రీ మిశ్రా కోరినారు.

దానిపై కేంద్ర న్యాయ వ్యవహారాలమంత్రి శ్రీ హెచ్. వి. పటాస్కర్ ప్రత్యుత్తరమిస్తూ, ఎన్నికల సంఘం బిహార్ సోషలిస్టు పార్టీకి ఎన్నికల గుర్తును ఇవ్వకూడదనే నిశ్చయించుకున్నది- ఒకవేళ సోషలిస్టుపార్టీ ప్రభుత్వాన్ని ప్రాతినిధ్య సంఘంద్వారా అభ్యర్థించినట్లయితే తాము నిరాకరించిన విషయాలేవో తెలియజేస్తామని ఉద్ఘాటించారు.

బందరు-కాకినాడ రేవుల అభివృద్ధి

విజయవాడ, నవంబర్ 14

కాకినాడ బందరు రేవుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఎనుకురుల జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆర్. కె. రంగక్ ఇక్కడ తెలిపారు. విజయవాడ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ నిర్వహించిన మెమొరాండానికి సమాధానమిస్తూ వీరు ఈ విషయాన్ని వెల్లడిచేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ మహాసభ

నవంబరు 16, 17, 18 తేదీలలో

కొత్తగూడెం, నవం 14

ఆంధ్రుల చిరకాల వాంఛితమైన ఆంధ్రప్రదేశ్ యేర్పడ్డం కూర్చోటి తెలుగు ప్రజలు ఐక్యం కావడం అవసరం. దీనితో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కార్మికోద్యమం కూడా ఐక్యం కావడం అత్యావశ్యకము. అందునిమిత్తం ఉభయ ప్రాంతాల ఎ.ఐ.టి.యు.సి. కార్మిక సంఘాల మహాసభ 1956 నవంబరు 16,17,18 తేదీలలో కొత్తగూడెంలో యేర్పాటు చేయబడింది-

ఈమహాసభకు సుప్రసిద్ధ కార్మిక నాయకులు శ్రీ ఎస్-ఎ-డాంగే, శ్రీ పక్కిరయ్య చెట్టియార్, శ్రీ కాల దండ్రమీనన్. శ్రీ కె-టి-కె. తంగమణి మొదలగువారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు-

కార్యక్రమం

16-11-1956 ఉ॥ 10గంటలనుండి 1 గం- వరకు పతాకోత్సవం; అమరవీరులు శేషగిరిరావు చిత్రపటావిష్కరణ, అధ్యాపనసంఘాధ్యక్షోపన్యాసం, ప్రారంభోపన్యాసం, సందేశాలు- సా॥ 4 గంటలనుండి రాత్రి 8గంటల వరకు పరిశ్రమలవారీ ప్రతినిధుల సమావేశాలు-

17-11-1956 ఉ॥ 8-30 గంటల నుండి 12 గంటల వరకు పరిశ్రమల వారీ ప్రతినిధుల సమావేశాలు- సా॥ 3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ప్రతినిధుల సమావేశం, కార్యదర్శి నివేదికపై చర్చలు,తీర్మానాలు-

18-11-1956 ఉ॥ 8.30 గంటల నుండి 12 గంటల వరకు ప్రతినిధుల సమావేశం, తీర్మానాలపై చర్చలు- సా॥ 2 గంటల నుండి 4-30 గంటల వరకు నూతన కార్యవర్గ ఎన్నికలు, 5 గంటల నుండి ఊరేగింపు, బహిరంగసభ, వైజ్ఞానిక కార్యక్రమములు-

లేఖావళి

మాజీ రేషన్ షాప్ యజమానుల యిబ్బందులు

అయ్యా!

వరంగల్ నగరంలో ఆహార ధాన్యాల రేషన్ దుకాణాలు సం॥ 1953 మధ్యలో మూసివేయబడినవి.

రేషన్‌షాపుయజమానులు ఒక్కొక్కరు ధరావతుగా ప్రభుత్వము వద్దవుంచిన రూ. 500 బిల్లులు సుమారు 3 సంవత్సరాలకు పైగా గడిచినప్పటికి జిల్లాకలెక్టర్ మొదలు ఆహార సప్లయి శాఖా మాత్యులుగారి వరకు విజ్ఞప్తులు పంపుకున్నప్పటికి అతీగతీ లేకపోయింది.

ఈ సంవత్సరం హైద్రాబాద్ జాతీయసభలో పి. డి. యఫ్. పక్ష సభ్యులు పైనమన్య గురించి ప్రశ్నించినప్పుడు గౌరవ మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారి సమాధానం 15 రోజులలో పరిష్కరిస్తామని హామీయిచ్చారు.

స్థానిక కలెక్టర్ ఆఫీసునుండి అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి రీఫండ్ స్టేట్‌మెంట్స్ పంపబడినవని చెబుతున్నారు, అకౌంటెంట్ జనరల్ కార్యాలయంవారు మాత్రం మాకేమి తెలియదంటున్నారు.

అటు హైద్రాబాద్ యిటుస్థానిక అధికారుల వ్యవహారంచూస్తే మా పరిస్థితి అయోమయంగాకన్పిస్తూవున్నది.

మిన్న వ్యాపారస్తులమైన మా విషయం ప్రభుత్వ నిర్లక్ష్యం అలసత్వ భావం శోచనీయముగా ఉన్నది. నూతన రాష్ట్ర మంత్రి వర్గమైనా మా మొర ఆలకిస్తుందని ఆశించవచ్చునా?,

ఇట్లు

మాటేటి పాపయ్య

వరంగల్ 13-11-1956

కాస్టోపాలిటన్ హాస్టల్ వార్డన్ చర్యలు

అయ్యా!

మొగల్ పూర గవర్నమెంట్ కాస్మోపాలిటన్ హాస్టల్‌లో మొత్తం (85) మంది విద్యార్థులు వున్నారు. అందులో 10 మంది విద్యార్థులు స్వయంగా రూ. 15/- చొ॥ ప్రతినెల చెల్లించుకుంటారు. మిగతా (75) మంది విద్యార్థులు భోజనము ఖర్చులకొరకు ప్రతివిద్యార్థికి రూ. 15/-చొ॥ ప్రతినెల ప్రభుత్వమే భరించుకుంది- (75) మంది విద్యార్థుల కొరకు ప్రభుత్వం రూ. 1125/- గ్రాంటు ప్రతినెల యిస్తుంది.

ప్రభుత్వం వైపునుండే (3) మరియు వంటచేయు నిమిత్తం, ఒకరిని భోజనము వడ్డించడానికి ఒక స్త్రీని హాస్టల్ పరిశుభ్రత కొరకు ప్రభుత్వమే నియమించింది.

వీరే కాకుండ సోషల్ నర్సింగ్ శాఖ వైపునుండి ఒక వార్డన్‌కూడా నియమించబడినారు. అయితే వార్డన్ ప్రభుత్వంనుంచి వచ్చే గ్రాంటునుండి కొంత కాజేస్తూ 15వ తేదీ సెప్టెంబర్ 1956 వరకు భోజనాన్ని పరిమితుల్లో (పరిపోదు) విద్యార్థులకు రెండుసార్లు పెట్టించేవారు. అన్నంలో కొన్నులు, యిసుక, చెత్తవుండిపుడేంది. ఈ సంగతిని కనిపెట్టి, విద్యార్థులు వార్డన్ అక్రమ చర్యలను ఆపి, గవర్నమెంటు నుండి లభించే గ్రాంటుతో విద్యార్థులే పూర్తి ప్రయోజనము పొందు నుద్దేశముతో (7) గురితో కూడిన ఒక నిర్వహణ కమిటీ ఎన్నుకొన్నారు. దానికి శ్రీ సత్యనారాయణ కార్యదర్శిగాను శ్రీ బాలస్వామిని ఫుడ్ మానిటరుగా ఎన్నుకున్నారు.

రెండు సంవత్సరములనుండి వార్డన్ ప్రభుత్వ గ్రాంటును విద్యార్థుల కొరకు ఖర్చుపెట్టక ప్రతిమాసము సుమారు రూ. 300/- తాను కాజేస్తున్నాడని విద్యార్థుల అందరూ.

ఇక మేనేజింగ్ కమిటీని ఎన్నుకున్న తరువాత భోజనమునకు ఇది వరలో లాగా పరిమితిలేదు సంతృప్తికరంగా పరిపోతు భోజనం విద్యార్థులకు లభించుతుంది. ఇందువలన వార్డన్ తనయొక్క దోపిడి సాగనందున నిర్వాహక కమిటీలోని శ్రీ సత్యనారాయణను, బాలస్వామిని, వార్డన్ చర్యలకు అడ్డువడే తదితర ఎనుకుడులను విద్యార్థులను పెడ్యూల్డు తరగతుల ట్రస్టు ఫండ్ హాస్టల్‌కు మార్చాలని పై అధికారులకు వార్డన్ సిఫారస్ చేశాడు- ప్రతి సంవత్సరము 10 మంది విద్యార్థులను ప్రభుత్వం అంటరానితనమును నిర్మూలించే ఉద్దేశ్యములో పెడ్యూల్డు తరగతుల హాస్టల్‌కు పంపించేది- ఇలా పంపించమని 31-7-56 తేదీన ఆర్డర్ కూడా వచ్చింది- కాని దాన్ని యింతవరకు పెండింగ్‌లోవుంచి వార్డన్ అక్రమాలను అరికట్టుటకుప్రయత్నించిన విద్యార్థులనే పంపించాలని సిఫారస్ చేయడం వార్డన్ తనఅక్రమాలను యథావిధిగా సాగించుకొనడంకొరకే ఇందుమూలమున విద్యార్థులందరు ఆందోళనచెందుచున్నారు- మరియు వార్డన్ సిఫారస ప్రకారం విద్యార్థులను మార్పుచేయకూడదని కోరారు.

దివరకువారువార్డన్ అక్రమచర్యలనువివరించింది అతనిపై చర్యతీసుకోవాలనీ,హాస్టల్ పరిస్థితులను చక్కదిద్దాలనీ విజ్ఞప్తి చేశారు.

ఇట్లు

సి. వీరస్వామి

హైదరుగూడా-హైద్రాబాద్

14-11-56

వార్డన్ తనయొక్క దోపిడి సాగనందున నిర్వాహక కమిటీలోని శ్రీ సత్యనారాయణను, బాలస్వామిని, వార్డన్ చర్యలకు అడ్డువడే తదితర ఎనుకుడులను విద్యార్థులను పెడ్యూల్డు తరగతుల ట్రస్టు ఫండ్ హాస్టల్‌కు మార్చాలనీ పై అధికారులకు వార్డన్ సిఫారస్ చేశాడు- ప్రతి సంవత్సరము 10 మంది విద్యార్థులను ప్రభుత్వం అంటరానితనమును నిర్మూలించే ఉద్దేశ్యములో పెడ్యూల్డు తరగతుల హాస్టల్‌కు పంపించేది- ఇలా పంపించమని 31-7-56 తేదీన ఆర్డర్ కూడా వచ్చింది- కాని దాన్ని యింతవరకు పెండింగ్‌లోవుంచి వార్డన్ అక్రమాలను అరికట్టుటకుప్రయత్నించిన విద్యార్థులనే పంపించాలని సిఫారస్ చేయడం వార్డన్ తనఅక్రమాలను యథావిధిగా సాగించుకొనడంకొరకే ఇందుమూలమున విద్యార్థులందరు ఆందోళనచెందుచున్నారు- మరియు వార్డన్ తనయొక్క దోపిడి సాగనందున నిర్వాహక కమిటీలోని శ్రీ సత్యనారాయణను, బాలస్వామిని, వార్డన్ చర్యలకు అడ్డువడే తదితర ఎనుకుడులను విద్యార్థులను పెడ్

వాడపల్లి వ్యాపారులు

గుబ్బావుపట్టయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నం. 4941
(గల్లాడు రోడ్లు)
హైదరాబాద్, 14-11-1956

120 కేజీల పల్లా ఒక్కంటికి		
కొద్దు బియ్యం	51-0-0	55-0-0
సంబల్లు కా॥	55-0-0	56-0-0
సంబల్లు పా॥	57-0-0	60-0-0
సాంబల్లు	66-0-0	70-0-0
సూకలు	40-0-0	44-0-0
వరంగల్ సాం॥	68-0-0	73-0-0
కందులు పెద్దవి		48-8-0
కందులుచిన్నవి	40-0-0	44-0-0
మినుములు	54-0-0	55-12-0
పెసలు	46-8-0	47-0-0
శెట్లం	40-0-0	45-0-0
తెల్లజొన్నలు	47-0-0	54-0-0
పచ్చజొన్నలు	40-0-0	42-0-0
మిరపకాయలు	120-0-0	260-0-0
వనుము	58 0-0	69-0-0
పెసర్లు		49-4-0
ఉల్లిగడ్డ కొత్తది	5-0-0	15-0-0
ఉల్లిగడ్డ పాతది	10-0-0	22-0-0
చింతపండు కొత్తది	50 0-0	68-0-0
యార్కనువ్వులు		98-0-0
తెల్లనువ్వులు	110-0-0	130-0-0
ఇలాయితలుకుచి॥ (సం॥ 1.8)		52-0-0
బోధనశక్కరి (సం॥ 1 8)		89-8-0
పెద్దకరంకవప్పు		62-0-0
చిన్నకరంకవప్పు	56-0-0	57-0-0
తనగవప్పు	58-0-0	60-0-0
పనరవప్పు	68-0-0	70-0-0
మినుపవప్పు	78-0-0	80-0-0
అంకరింది		51-0-0
ఖనియాలు		
బొగ్గెర్లు		43-0-0
12 కేజీల మణుగు		
అల్లం	4-8-0	5-0-0
యాల్లిగడ్డ	8-0-0	9-8-0
పలుక్కూరా		16-0 0
ఆలుగడ్డ		6-0 0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన పరుకలు పంపవచ్చును- తెప్పించుకోవచ్చును-

---

కాశ్మీర్‌లో భూమికంపించుట

శ్రీనగర్, నవంబర్ 14

నేటి ఉదయం 6 23 గంటలకు కాశ్మీర్‌లో భూమికంపించినది. ఈ భూకంపము ఒక నిముషముపాటే జరిగినది. దీనివల్ల ఆస్తి హానినష్టము లేమీ కలుగలేదని తెలియుచున్నది.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

శుక్రవారం, నవంబరు 16

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 తెలుగువార్తలు 7-15 కార్యక్రమ వివరణ పి. శంకరశర్మ: వీణ 8-45 కన్నడమువార్తలు 8-00 ఆంగ్ల మువార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 డి. శంకరశాయి: ఖయాల్ ఘూర్జరీ తోడి (ఎక్ తాల్) 7-45 శాంతారంజన్: భజన్, గీత్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గీత్ మాధురి (రి) 12-50 మరాటీలో వార్తలు 1-00 మహిళా సమాజం నిర్వహణ: రమాదేవి ఆరోగ్యమే మహాభాగ్యము: రక్తహీనత ప్రసంగము ఇల్లు ఇల్లాలికి సూచిక ప్రసంగము సున్నశేథ సుగమ్ సంగీత్ (ఎరి) సంగీత భీష్మం హాస్య ప్రసంగం ఇష్టాగోష్ఠి 1-45 నాదిస్వరం (రి) 1-50 తెలుగువార్తలు 2-00 ప్రసార సమాప్తి. 3 45 పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 శాంతారంజన్: గీత్ 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6 00 మరాటీలో కార్యక్రమము 6-30 గ్రామసీమ ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు గీతావళి: వి. ఇందిరాదేవి వార్తలు, అభిప్రాయాలు బజారుధరలు, వాతావరణము 7-00 తెలుగువార్తలు 7-15 గ్రామసీమ ఆధార విద్య ప్రసంగము గీతావళి: వి. ఇందిరాదేవి 7-30 మద్రాస్ ఎ వరె 8-30 ఢిల్లీవరె 8-45 ప్రాంతీయ సైనికదినం కేంద్ర రక్షణ మంత్రి ప్రసంగం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 గీతావళి (విజయవాడనుండి రికార్డు) 9-50 డి. శంకరశాయి: ఖయాల్ మియా మల్లార్ (ఎక్ తాల్) తుమ్రీ కాఫి 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-50 స్వాగతము 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగున వార్తలు 7-15 గానసుధ (రి) 7-30 మద్రాస్ ఎ వరె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు సేవా తత్పరులు: ఫాదర్ జేమియర్ ప్రసంగము సంగీత పాఠము 1-00 గీత మంజరి (రి) 1-30 వాద్యసంగీతము (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగు వార్తలు 2-00 వీణ: నిలయవిద్వాంసుడు 2 10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాధురి: ఋషీకేశి ప్రసంగము (ఎరి) హిందీ పాఠము 2 40 వీణ: నిలయ విద్వాంసుడు 2 50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చిరస్మరణీయులు: వివేకానంద ప్రసంగము పాటకథ పాతవస్తువుల కొత్త ఉపయోగము: గ్లాస్ ప్రసంగము 3-20 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కె. వి. రాఘవాచార్యులు వయొలిన్ 5-45 సంగీత శిక్షణ 6-00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6-05 ప్రాంతీయవార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము నీలాదేవు స్త్రీలకు ముద్దుపేరు ఆడదాని కేల అధికకోపము పాట నాకే అధికారమిస్తేనా, ప్రపంచ శాంతిని నెలకొల్పుతాను ప్రసంగం చిలుకల్లు చిలుకల్లు జానపద గీతం జానంతానం: జాతీయతగలది ప్రసంగము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము రంగులరాట్నం 7-30 మద్రాస్ ఎ వరె 8-30 ఢిల్లీవరె 8-45 ప్రాంతీయ సైనికదినం కేంద్ర రక్షణమంత్రి ప్రసంగం 9-00 ఆంగ్లమున వార్తలు 9 15 కవి సంగీత నాటిక రచన: నూరంపూడి భాస్కరరావు 9 30 గీతావళి ఎ బి ఆర్ వాద్యబృందమునకు 9 50 వాద్యసంగీతం (రి) 10-00 ప్రసార సమాప్తి.

తెలుగు విజ్ఞాన సర్వస్వము

కేంద్ర ప్రభుత్వ బహుమానము

మద్రాస్, నవంబర్ 14

భారత ప్రభుత్వపు సమాచార, ప్రచార, ప్రసారశాఖామంత్రిత్వము వారు జాతీయభాషలలో హిందూదేశములో తయారైన భాగితముమీద ముద్రితమై ప్రకటితమైన తెలుగు విజ్ఞాన సర్వస్వము, "శాతిక-రసాయన శాస్త్రములు" సంపుటమునకు రూప కల్పనయందలి విశిష్టతకుగాను బహుమానమునిచ్చి యున్నారు.

ముద్రణమునకు కూడ ఇటువంటి బహుమానమునే పైనుదాహరించిన "భౌతిక-రసాయన శాస్త్రముల" సంపుటమును ముద్రించినందుకుగాను హిందీ ప్రచార ముద్రణాలయమునకు కూడ ఇచ్చియున్నారు.

ఉత్తమ గ్రంథాలకు బహుమతులు

భారత ప్రభుత్వ విద్యామంత్రాంగంచే

కొత్తఢిల్లీ, నవంబర్ 14

కేంద్ర విద్యామంత్రాంగం వరయోజనులకొరకై అన్ని భారతీయ భాషలలోపుస్తకములపోటీలనుబహుకరించు.

ఉత్తమంగా పరిగణింపబడినపుస్తకాలకు ఐదు వెయ్యిరూపాయలబహుమతులు 35 ఐదువందల రూపాయల బహుమతులు ఇవ్వబడగలవు. రచయితలకు ఇవ్వబడే బహుమతులుఅన్ని భారతీయ భాషలకు సమానంగా పంచబడుతవి.

బహుమతి పొందిన ప్రతిగ్రంథ ప్రతులువెయ్యి ప్రభుత్వంకొని కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఎన్.ఇ.ఎస్. బ్లాకులలో పంచిపెట్టుతుంది.

వివేకవర్ధిని హైస్కూలు

ఆవరణలో నవంబర్ 5 నుండి హిందీ ప్రచార సభ నగరశాఖ ఆధ్వర్యంలో ప్రథమనుండి భూషణ్‌వరకు హిందీ పరీక్షలకై తరగతులు నడుపబడుతున్నవి. ఈ నెల 20 వ తేదీలోగా చేరదలచినవారంతా చేరవచ్చును.

ప్లేగ్ డిపార్టుమెంటునుండి తొలగింపబడే కార్మికుల సమస్య

హైదరాబాద్, నవంబర్ 14

ఐ-ఎన్-టి-యు-సి ఉపాధ్యక్షులు జి. వెంకటస్వామి ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎల్-ఎన్ గుప్తను కలసి తొలగించబడిన ప్లేగ్ డిపార్టుమెంట్ వర్కర్లగూర్చి మాట్లాడినారు.

వీరు చెప్పిన అంశాల సారాంశాన్ని తొలగింపబడుతున్న 40 మంది కార్మికుల రిప్రెజెంటేటివ్ తేది 13-11-56 నుండి 1-12-56వరకు పొడిగించి ఈ లోగా ఆర్థిక కార్మిక మంత్రులతో విచారించగలనని తెలిపారు.

కల్లోలిత ప్రపంచానికి భగవద్గీతా సందేశం

శాంతిని చేకూర్చగలుగుతుందని వంగీపురం వారి ప్రసంగం

వరంగల్లు, నవం 14

అణుబాంబుల యుగంలో యుద్ధోన్ముఖమైన నేటి కల్లోలిత ప్రపంచానికి భగవద్గీతా సందేశం శాంతిని చేకూర్చగలుగుతుంది.

భారతీయ సంస్కృతికి, భారతీయుల ఆచార వ్యవహారాలకు భగవద్గీత మూలాధారం. కొన్నివేల సంవత్సరాలకు పూర్వం శ్రీకృష్ణ పరమాత్మచేత ఉపదేశింపబడిన ఈ గీత నేటికి అమృత ప్రాయంలా వుండి ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇవ్వగలుగుతున్నదని న్యాయ సాహిత్య విద్యాప్రవీణ, సాహిత్యరత్న (అలహాబాద్) శ్రీ వంగీపురం రామానుజాచార్యుల గారు ఇటీవల తమకు ఇరిపిన సన్మాన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

స్థానిక గీతా ప్రచార సమితి పక్షాన శ్రీ వంగీపురం రామానుజాచార్యులగారికి శ్రీ రుద్ర మాంతా ప్రాథమిక పాఠశాలయందు సన్మానం జరుపబడింది. ఈ సమావేశానికి పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ చెరకు శాంతయ్యగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు తమ ప్రసంగములో ఇలా అన్నారు.

కవులకు, పండితులకు ఈలాంటి సన్మానాలు జరుపటం చేశారం. ఈలాంటి వాటివల్ల ఆయా కవులయందు, లేక పండితుల యందుండే ప్రతిభ దేశానికి, ప్రజలకు విదితం కాగలదు. తద్వారా వారిలో అణగారియున్న విద్యత్పై కుబికి రాగలదన్నారు- భగవద్గీతపై ప్రసంగిస్తూ భగవద్గీతమానవాభ్యున్నతికి చక్కని పునాదుల్ని నిర్మించగలమహత్తరమైన గ్రంథం దీన్ని పఠించటంవల్ల, దేశానికి, ప్రజలకు సుఖసౌఖ్యాలు, శాంతి సమానాలూ చేకూరగలవు అన్నారు.

తర్వాత శ్రీపండిత కోవిల లక్ష్మీనరసింహాచార్యులగారు మాట్లాడుతూ, భగవద్గీతను, కలకండతో పోల్చుచూ, కలకండలో విడువదగిన పదార్థమేదియును కానరాదు, చెరుకులో పిప్పి విడువదగినది. అందుకే ఏ రంగములో చూచిన భగవద్గీత ఉద్గ్రంథమే కాకుండా, మానవాభ్యున్నతికి మకుటాయమానంగా ఉన్నదన్నారు.

గీతా ప్రచారక సమితి కార్యదర్శిగారు సమితి కార్యక్రమాలను వివరిస్తూ 8 మాసాలుగా సమితి గీతా ప్రచారానికి ఎన్నో కార్యక్రమాల్ని నిర్వహించిందని తెలిపారు. శ్రీ వంగీపురం రామానుజాచార్యులగార్ని సభికులకు పరిచయం చేశారు.

శ్రీ వంగీపురం రామానుజాచార్యులగారు భగవద్గీత, మానవాభ్యుదయమునుగూర్చి ఇలా ప్రసంగించారు.

భారతదేశము, భారత జాతి ఇతర జాతులకంటెను ఇతర దేశాలకంటెను చాలా కాలమునుండి అభివృద్ధి దశలోయుండి, చరిత్రకందని కాలమునుండి కూడా మంచి జాగరూకతతో అన్నిరంగాలయందు అభివృద్ధి చెందియున్నదని పాశ్చాత్య చారిత్రికులంగీకరించిన విషయమే ఇలా వుండటానికి కారణాలు, భగవద్గీతనుండి వెలువడిన అహింసా పరమోధర్మః మొదలగునీతి సిద్ధాంతములేను.

మహాత్ములంతా ఒకచేత భగవద్గీతను బూనియే విశ్వశాంతికి సందేశాలిచ్చారు. గాంధీమహాత్ముడు గీత జాపిన సత్యాహింసల సిద్ధాంతముల పైననే మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టారు: ఆ సిద్ధాంతాలే నేడు రాజ్యాంగంలో సోపపత్తికం స్థానము, పంచశీల సూత్రాలకు మార్గదర్శకములు.

గీత సముద్రమువంటిది. సముద్రంలో రత్నాలు మణులు మొదలగు వాటివలె గీత ప్రదర్శించు ప్రతి సిద్ధాంతము యదార్థమే దేశకాల పరిస్థితుల పరిణామముల ననుసరించి విశ్వశాంతికి ఆయా కాలములలో విభిన్న విధానములవసరము. అట్టి విధానములన్నింటినీ ప్రపంచానికి ఆయా కాలములలో భగవద్గీతయే జూపగలుగుతుందన్నారు.

తర్వాత శ్రీ సుబ్బరామశాస్త్రి స్థానిక సంస్కృత కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ శ్రీకృష్ణుని గీతోపదేశము కేవలము అర్జునునికే కాక మానవమాత్రులందరికీ ఇచ్చిన సందేశం అని అన్నారు.

శ్రీ మొరార్జీదేశాయి

కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం

కొత్తఢిల్లీ, నవంబర్ 14

కేంద్ర మంత్రిగా మొరార్జీ దేశాయ్ నేటిఉదయం ప్రమాణస్వీకారాన్ని చేశారు-

నేడు దేశాయి లోకసభలో ప్రసంగిస్తుండగా సభ్యులు హర్షధ్వానాలు చేశారు-

---

శ్రీ నెహ్రూకు అభినందనలు

న్యూఢిల్లీ, నవం 14

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా నేడు లోకసభ ఆవరణలో ప్రతిపక్ష పార్టీల నాయకులు శ్రీయుతులు ఎస్-సి-భట్టర్జీ (హిందూమహాసభ), ఎ-కె-గోపాలన్ (కమ్యూనిస్టుపార్టీ), అశోక్ మెహతా (పి-యస్-పి) గారలు హార్దిక అభినందనములను తెలియచేశారు-

---

రైల్వేల నిర్వహణ సామర్థ్యం

గత సంవత్సరప్రగతి

న్యూఢిల్లీ, నవంబరు 14

భారతరైల్వేల నిర్వహణ సామర్థ్యం గత సంవత్సరం విశేషంగా పెరిగింది- అంతకు పూర్వపు ప్రమాణాలు అధిగమించబడినవనీ, భారీదుగజ మార్గములో సరుకుల రవాణా నూటికి 84 వంతులు కొనసాగిందనీ అధికార రీత్యా ప్రకటించబడింది. రైల్వేల ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నిర్వహణ సామర్థ్యాన్ని నూటికి 10 వంతులు పెంచడానికి తలపెట్టబడింది. పారిశ్రామిక పురోభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం యివ్వబడినందున రైళ్ళ రవాణా సౌకర్యాలుకూడ పెంపొందించవలసి వున్నది-

---

కవిరాజ్ ఎన్.ఎన్. సెన్ వారి
సిద్ధమకరధ్వజ:-
సాధారణ బలహీనత, నరముల బలహీనత, మానసికదుర్బలత్వము మెదడు బలహీనత మున్నగు ఆరోగ్యములకు పనిచేయును.
వసంత కుసుమాకర రసము:-
అతిమూత్రము, బలహీనత, మూత్రవ్యాధుల నిర్మూలనకు దివ్యౌషధము.
కవిరాజ్ ఎన్.ఎన్. సెన్ & కం
ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లోవర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా- 1

9 వ వారము.
జయభేరీవారి
బాలసన్యాసమ్మ
రాజేశ్వర్ సికింద్రాబాద్, రీగల్ హైదరాబాద్, మార్కండేయ వరంగల్.
నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥
(Cima) పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
సినీ ఆర్ట్సు వారి
'సమందరి డాకు'
కా॥ నాదిరా, నాసర్, తమ్ కుమ్, జానివాకర్.
స్టేట్ టాకీస్ హైద్రాబాదు (Trupix), మినర్వా సికింద్రాబాదు, జియ మల్లేపల్లి. ఫిలిమ్షా రిలీజ్.

19 వ వారము.
గురుదత్ వారి ఏ-ఐ-డి
తారలు:- దేవానంద్, షకీల, వహీదారెహమాన్,
ప్యాలెస్ హైద్రాబాదు.
నేడు 6-30, 9-30 గం॥ చూడండి.
(విజయా రిలీజ్) (Trupix)

6 వ మహత్తరము.
మహి ప్రొడక్షన్స్ వారి
"శ్రీ గౌరీమహాత్మ్యం"
(తెలుగు)
★ తారాగణం:- శ్రీరంజని, సూర్యకాంతం, రేలంగి, ఎన్. టి. రామారావు, సి. ఎస్. ఆర్. & ముక్కామల
సాగర్ హైద్రాబాదు. ప్యారమౌంటు సికింద్రాబాదు.
మరియు శ్రీరాజరాజేశ్వరి (విజయా రిలీజ్) వరంగల్.
Trupix

4 వ సంయుక్త వారము
ఫిలిమ్ స్థాన్ వారి
'దుర్గేశ్ నందిని'
(గేవాకలర్‌లో)
తా: జయవంత్- ప్రదీప్‌కుమార్- బీనారాయ్- అజిత్- నిగార్ సుల్తానా-
సంగీతము:- హేమంత్‌కుమార్,
అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్
Trupix

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రతిపాట ఒకఆకర్షణ. ప్రతినృత్యము అద్భుతమైనవి.
ప్రతి సీను నవ్వును కలిగించును.
కె. అమర్‌నాథ్ ప్రొడక్షన్స్
'సంయా అందాజ్'
తా॥ కిషోర్ కుమార్, మీనాకుమారి, ప్రాణ్. జానివాకర్ కుంకుం.
జమ్‌బుడ్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్.
ప్యారడైజ్ సికింద్రాబాద్.
16-11-56 నుండి ప్రభాత్ నిజామాబాద్.
మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్.

వాడపల్లి వ్యాపారులు వారి సలహా మేరకు
మీ యిల్లు అంతా తాజా పూవుల సువాసన కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మీ మనస్సు ఆనందం కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మైసూర్ పి. అగర్ బత్తి వర్క్సు సికింద్రాబాద్.
MASTHANA DURBAR BATTI
AWARDED GOLD MEDALS FAMOUS ALL OVER INDIA

రైల్వే ఆర్థిక అధికారుల సమావేశం

న్యూఢిల్లీ, నవం 14

రైల్వేల ఆర్థిక కమీషనరు శ్రీజె. దయాల్ అధ్యక్షతన న్యూఢిల్లీలో మొన్న భారతీయ రైల్వేల ఆర్థిక సలహాదారులు చీఫ్ అకౌంట్ల ఆఫీసర్ల సమావేశం ప్రారంభమైంది. రైల్వేబోర్డు అధ్యక్షుడు తదితర సభ్యులుకూడా సమావేశానికి హాజరైనారు-

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలు జరిపే విషయంలో ఎదుర్కొనవలసివచ్చే ఆర్థిక సమస్యలు అకౌంట్ల సమస్యలను పరిశీలించే నిమిత్తం ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఖర్చును అదుపు చేయడానికి తీసుకోవలసిన చర్యలు, అకౌంట్లపద్ధతిని సుగమంచేయడం మొదలైన విషయాలను గురించి చర్చ జరిగింది-

ప్రతి రైల్వేలోనూ వ్యయాన్ని అదుపులేస్తూ డబ్బు పొదుపుగా వాడేట్టు చూడడానికి కొన్ని సంఘాలను నెలకొల్పే విషయమైకూడా చర్చజరిగింది.

బంగారుగని కార్మికుల సమ్మె

విరమణపై ఒక వివరణ

హైద్రాబాద్, నవంబర్ 14

హైద్రాబాద్ గోల్డుమైన్స్ కంపెనీ సెక్రెటరీ ఒక ప్రకటనలోహట్టి బంగారుగని కార్మికుల సమ్మెకంపెనీ డైరెక్టర్లతో డాక్టర్ జె-ఎన్. మేల్‌కోటు ఇచ్చినహామీపై విరమింపబడినదన్న వార్తనుఖండిస్తూ వీరు ఎట్టిహామీని ఇవ్వడం జరుగలేదని వీరు 26 అక్టోబర్‌నాడు చేసిన ప్రకటనలో అక్టోబర్ నెలాఖరులోగా పనిలోచేరు కార్మికులపై ఎట్టి చర్య తీసుకొనబడదు అని మాత్రమే తెలిపారని సూచిస్తున్నారు.

ఉభయ వేదాంత విద్వాన్ శ్రీ అనురవాది వెంకటనరసింహాచార్యుల గారు మాట్లాడుతు గీతకల్ప వృక్షము వంటిది. అర్జునుడు ధర్మాధర్మ వివేక శూన్యుడై శ్రీకృష్ణుని ప్రశ్నించగా గీతయనే ధర్మోపదేశమును చేయటము జరిగినది. గీతా తత్వము భగవద్భక్తియే కాక విశ్వశాంతికి మార్గదర్శకం అన్నారు.

శ్రీహరి రాధాకృష్ణ పండితులు ప్రసంగిస్తూ ప్రతిజాతికి సంస్కృతి కలదు భారతజాతి సంస్కృతిని భగవద్గీత చూపుతుంది అన్నారు.

తర్వాత గీతా ప్రచార సమితి అధ్యక్షులు అనుడా. వీరభద్రరావుగారు, శ్రీ వంగీపురం వారిని పుష్పమాలాదులతో సత్కరించారు.

శ్రీ ఆచార్యులగారుయువకులైనా, మంచి పాండిత్యము గడించిన మేధావులనుట ముదావహము.

వీరి గీతోపన్యాసము మా హృదయాలలో ఒకకొత్త వెలుగును వెలిగించినది అన్నారు.

సభకు విచ్చేసి తమ అమూల్య సందేశముల నిచ్చిన పండితులకు సభికులకు ధన్యవాద సమర్పణతో సభముగిసినది-

గ్రామ వార్తలు

సహకార దినోత్సవము
గోవిందరావుపేట (యులుగు)
నవంబర్,14

రేపు తేదీన సాయంత్రం 3 గంటలకు చల్వాయి సహకార బ్యాంకు వారి ఆధ్వర్యాన గోవిందరావుపేటలో అఖిలభారత 34 వ సహకార దినోత్సవము జరుపబడినది. సంఘ అధ్యక్షుడు కార్యదర్శులు, పుర ప్రముఖులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థినులు మొదలగువారితో సహకార ఝుండా ఊరేగింపు జరుపబడింది. సంఘాధ్యక్షులు శ్రీ కోసరి ముత్తిరెడ్డిగారిచే ఝండా వందనము జరిపించబడింది. పాఠశాల విద్యార్థినులు జాతీయ గీతము ఆలాపించారు. అనంతరము చల్వాయి- గోవిందరావుపేట యువకుల కబడ్డీ పోటీలు జరుపబడినవి. చల్వాయి టీము గెలుపొందెను. పోటీలలో పాల్గొన్న యువకులకు అధికార వర్గానికి, ఉపాధ్యాయులకు అల్పాహార విందొసంగబడెను.

రాత్రి 8-30 గంటల నుండి శ్రీ ముత్తిరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడెను. ములుగు తాలూకా సహకార సంఘ యినస్పెక్టర్ శ్రీ లక్ష్మీకాంతరావుగారును, సూపర్ వైజర్ చిదంబరంగారును యీ సమావేశములో పాల్గొనిరి. ప్రతిజ్ఞాస్వీకారము శ్రీ యల్లాప్రగడ కృష్ణమూర్తిగారిచే చదివి వినిపించబడెను. జనత్ కంభ (పొదుపరితనము)ను గురించి యినస్పెక్టర్ శ్రీ లక్ష్మీకాంతరావుగారు ప్రబోధించిరి. స్థానిక సంఘ కార్యదర్శి శ్రీఅట్లూరి రామేశచంద్ర చౌదరిగారు, యువక రైతు శ్రీ ఎలమంచిలి కృష్ణమూర్తిగారు సహకార సంఘముల ఆవశ్యకత, స్థానిక సంఘాల కృషి వివరించిరి.

అనంతరము ములుగు కమ్యూనిటీ ప్రొజెక్టువారి బుర్రకథ దళముచే బుర్రకథ చెప్పబడెను.

గోహత్యా నిరోధ సప్తాహం
జఫర్‌గఢ్‌పల్లి, 14 నవం

9-11-56 తేదీన 5-30 గంటలకు సాయంకాలమున గోవులను పూజించి ప్రత్యేకమైన తీరేగింపుతో 'గోమాతకు జై' గోహత్యను నిరోధించాలి అని నినాదాలిస్తూ వాడవాడలా తిరిగారు. తదనంతరము రాత్రి 8 గంటలకు జఫర్‌గఢ్ హనుమాన్ గంజ్ వద్ద సంఘ కిష్టయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడినది. యెల్లంబొట్ల కిష్టయ్య పండితులవారు ఉపన్యసించారు. అనంతరము శ్రీ కొప్పుల నర్సయ్యగారు గోహత్యా నిషేధాన్ని సమర్థిస్తూ మాట్లాడినారు. తరువాత ఊరిలో ఉన్నటువంటి చిరుతల రామాయణము బట్టువారు చిరుతల రామాయణాన్ని అందర పట్టాభిషేకము వరకు ప్రదర్శించారు.

కరీంనగరం తాలూకా
పి. డి. యఫ్. మహాసభ
కరీంనగరం, 14-11-56

కరీంనగరం తాలూకా పి.డి.యఫ్ మహాసభ 11-11-56 నాడు కరీంనగరంస్థానికంలో జరిగింది. తాలూకా అన్ని ప్రాంతాల నుండి 65 మంది ప్రతినిధులు పాల్గొన్నారు- కరీంనగరం గ్రామపంచాయితీ అధ్యక్షులు శ్రీ హనుమాన్ సింగ్‌గారు ఈ మహాసభకు అధ్యక్షత వహించారు.

మహాసభలో శ్రీ డా॥ వెంకటరామారావు ఎం.ఎల్.ఏ.గారు ఎక్కువ సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నందుకు హర్షం వెలిబుచ్చుచు గత ఎన్నికలకుండి యిప్పటివరకు కరీంనగరం తాలూకాలో పి.డి.యఫ్. ప్రజలకు చేసిన సేవను సమీక్షించారు, ఆసెంబ్లీలో పి.డి ఎఫ్. నిర్వహించినపాత్రను వివరించారు.

తదుపరి పలు ప్రాంతాల నుండి మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు కరీంనగరం తాలూకాలో పి. డి. ఎఫ్- పాత్రపై వారివారి అభిప్రాయాలను వివరించుతూ రానున్న జనరల్ ఎన్నికల్లో విజయాలు సాధించుటకు అన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

తరువాత తాలూకా పి.డి.యఫ్. కార్యదర్శిగా శ్రీ బి. కిష్టమా రావుగారిని 15 మందితో కూడిన కార్యవర్గాన్ని తీసుకున్నది. తరువాత సాంతంలో జరుగనున్న జిల్లా మహాసభకు 25 మంది ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు.

హెచ్.పి.సి.సి. ప్రధాన కార్యదర్శికి స్వాగతం
మానుకోట, నవంబర్ 14

9-11-56 వ తేదీన మానుకోట తాలూకా బలపాల గ్రామకాంగ్రెస్ కమిటీనుండి, శ్రీ ఎస్.రామచంద్రారెడ్డి బి. ఏ. గారికి, గ్రామపెద్దలు ఘనమైన స్వాగతమివ్వబడినది-స్వాగతములో మనూరు మూడు వేలమంది పాల్గొన్నారు. శ్రీ కార్యదర్శిగారిని పూలమాలాలంకృతులనేసి జయజయధ్వానాలమధ్య బండి 12 జతల ఎడ్లనుకట్టి ఊరేగింపుతో గ్రామ కాంగ్రెస్ కార్యాలయమునకు తీసుకెళ్ళారు.

తర్వాత 7 గంటలకు గ్రామ గ్రంథాలయ మరియు రేడియో ప్రారంభోత్సవము జరిపారు-

8 గంటలకు డోర్నకల్లు పట్టి కార్యకర్తల సమావేశము జరుపబడినది.సుమారు 100 మంది కార్యకర్తలు సమావేశములో పాల్గొన్నారు. కార్యకర్తలు శ్రీ రామచంద్రారెడ్డిగారి యొక్క సేవను ప్రశంసించుతూ వారు పి.సి.సి. కార్యదర్శిగా నియుక్తులయినందుకు వారికి అభినందనలుతెలిపారు.

రాత్రి 9-30 నిమిషములకు బహిరంగసభ శ్రీరావూరి వీరయ్య డి.సి.సి. ప్రతినిధులుగారి అధ్యక్షతన జరిగినది-

పంచాయతీ వారోత్సవము
ఫణిగిరి, నవంబర్ 14

నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకాలో చేరిన ఫణిగిరి గ్రామంలో డిప్యూటీ కలెక్టర్‌గారి సూచన ననుసరించి స్థానిక పంచాయతీ బోర్డు యాజమాన్యమున తేదీ 1-11-56 నుండి 7-11-56 వరకు పంచాయతీ వారోత్సవము జయప్రదముగ జరుపబడింది-

ఈ యుత్సవములో స్థానిక యువకులు, ఉపాధ్యాయులు, పోలీసువారు, బోర్డు సభ్యులు మొదలగువారు పాల్గొని-గ్రామములోని, హరిజనవాడలోని వీధులు, గుంటలు మున్నగునవి మిక్కిలి ఉత్సాహముతోడను, పట్టుదలతోడను శుభ్రపరిచిరి.

వారాంతమున 7-11-56 ఉదయం జండావందనము, నాయింతరం అటల పోటీలు జరుపబడెను. విన్నుట స్థానికన్యూక్లియర్ పిడ్యూటీ ఇన్స్పెక్టర్‌గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగి అటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు వంచిపెట్టబడెను. పలురుప్రజాహిత కార్యాచరణ విషయములపై ఉపన్యసించిరి. స్థానిక వైద్యులగు శ్రీదుస్సా నత్యనారాయణగారుహరిజనులకు వస్త్ర దానము, హరిజన విద్యార్థులకు కాపీ, పెన్సిళ్ళు వంచిపెట్టిరి.

యువకులు "అలీయార్జున్"అను పౌరాణిక నాటకమును వీధి నాటకముగను, విద్యార్థులు "బూరెలమూకుడు"అను విశాంత నాటికను రసవంతముగ ప్రదర్శించిరి. ఉత్తమ నటులకు బహుమానములు ఇవ్వబడెను. మొత్తముపై ప్రజా సహకారముతో ఉత్సవము జయప్రదముగ నిర్వహింపబడెను.

రైస్ అండ్ ఆయిల్ మిల్లు కార్మిక సంఘ ఎన్నికలు
పరకాల, నవంబర్ 14

11-11-56 ఆదివారము రోజున రైస్ అండ్ ఆయిలు మిల్లు కార్మిక సంఘ ఎన్నికలు శ్రీ మూచెర్ల గోవిందుగారి అధ్యక్షతన జరిగినవి.

అధ్యక్షులు శ్రీ యం. యాదగిరిగారు- ఉపాధ్యక్షులు శ్రీ అడ్డికి శేఖర్ నదవలిగారు కార్యదర్శి శ్రీ మూచర్ల లింగయ్యగారు సహ కార్యదర్శి శ్రీ బుక్కి సత్తయ్యగారు కోశాధికారి శ్రీ బైతి కొమురయ్యగారు ఆర్గనైజర్. శ్రీ ఎ. గోవిందురావుగారు 22 మంది కార్యవర్గ సభ్యులుగూడా ఎన్నుకొనబడిరి-

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవం
జేర్యాల, నవం 14

3వ తేదీన స్థానిక పాఠశాల అవరణలో ఆంధ్ర ప్రదేశ్ అవతరణ మహోత్సవము జరిపిరి, ఆ సమావేశమునకు స్థానిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి-టి యాదగిరిరావుగారు అధ్యక్షత వహించిరి. పురప్రముఖులు గ్రామస్థులు అనేకులు విచ్చేసిరి- శ్రీహరి స్వామి ఉ. లింగయ్య, శ్రీశైలం, ఆర్. నర్సయ్య, ఎమ్. శేషాద్రి, ఎమ్. శ్రీనివాసాచారిగారలు ప్రసంగించిరి.

సహకార ఉత్సవము
దేవరకొండ, నవం 14

దేవరకొండ తాలూకా టూకా ఆఫీసులో శ్రీ కొండల్‌రావు అడ్వకేటుగారి అధ్యక్షతన సహకారసప్తాహమునకు సభజరిగినది. అందులో మొదట ఝండావందనము శ్రీ కొండల్‌రావుగారు చేసిరి. తదుపరి సహకార గేయాలు పాడిరి. పైనుండి రాబడిన సహకార సప్తాహ విషయములు వివిధ రూపముగ వివరించబడినవి. తర్వాత సభ ముగింపజేసినది. యీ వారము ఈ సప్తాహ సిల్‌సిలాలో సహకార సంఘాల గ్రామాలలో చిన చిన్న సభలు యేర్పాటు చేయబడినవి.

బియ్యపు పంట పెంపుదలకు భారతదేశం కృషి
కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ దేశముఖ్ వివరణ
కలకత్తా, నవంబరు 14

"అంతర్జాతీయ బియ్యపు వ్యవసాయాల సంఘం 1949 జనవరిలో నెలకొల్పబడినప్పటినుండి, ప్రకటన నియమయిన కృషిని సాగించింది." అని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ మొన్నయిక్కడ ప్రారంభమయిన అంతర్జాతీయ బియ్యపు వ్యవసాయాల సంఘం పందవ వార్షిక సమావేశములో చేసిన అధ్యక్ష ప్రసంగంలో పేర్కొన్నారు- డొమినికన్ రిపబ్లిక్, ఇండొనీషియా, ఇటలీ, జపాన్, లావోస్, పాకిస్థాన్, కాయ్‌లాండ్, బ్రిటను, వియత్‌నామ్, ఆస్ట్రేలియా, సింహళం, ఫ్రాన్సు, నెదర్లాండ్సు, అమెరికా, ఇండియాల ప్రతినిధులు ఆ సమావేశానికి హాజరయినారు- పశ్చిమ బెంగాలు ఆహారమంత్రి శ్రీ పి- సి- సేన్ సమావేశానికి ప్రారంభోత్సవంచేశారు- ఈ సమావేశం నవంబర్ 19వ తేదీవరకూ జరుగుతుంది. భారతదేశములో బియ్యం ఉత్పత్తిని పెంపొందించడానికి తీసుకో జరుగుతున్న చర్యలను గురించి మన్నిస్తూ డా॥ దేశముఖ్ యిలాఅన్నారు. ఉత్పత్తులను పెంపొందించి ప్రజలజీవనస్థాయి పెరిగేటానికి పెంపొందించడానికి భారతప్రభుత్వం 1951లో తలపెట్టిన కార్యక్రమం యిక్కడుంది కూడా కొనసాగుతుంది. ఇప్పటివరకు సాధించిన ఫలితాలు చాలా ప్రోత్సాహకరముగా వున్నాయి-

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అభివృద్ధి కార్యక్రమాలకు 4,300 కోట్ల రూపాయలు కేటాయించబడుతుంది- అందులో 41కోట్ల రూపాయల వ్యవసాయాభివృద్ధికి కేటాయించబడ్డాయి- ఉద్యానవనాల పెంపకం, పశుపోషణం, అటవీ సంపదాభివృద్ధి, మత్స్యపరిశ్రమ మొదలైన వాటికి ఆధునాతనమైన యోగించబడుతుంది. జపాన్ పద్ధతిలో వరిసాగును ప్రవేశపెట్టడంవల్ల వ్యవసాయోత్పత్తులు పెంపొందాయి. 1955-56లో 20 లక్షల ఎకరాలలో ఈ పద్ధతి ప్రవేశపెట్టబడింది. ద్వితీయ ప్రణాళికలో ఈ పద్ధతిని 40 లక్షల ఎకరాలలో ప్రవేశపెట్టాలని నిర్ణయించబడినా ఒక కోటి ఎకరాలలో ప్రవేశపెట్టగలమని విశ్వసిస్తున్నాను-

జపాన్ పరిసాగు పద్ధతిని ప్రవేశపెట్టిన ప్రతిరైతు అతిఆర్థికాభివృద్ధి పొందగలడని అనుభవంమీద తెలుసుకొన్నారు. జాతీయ విజ్ఞాన సమాజ విజ్ఞాన కార్యక్రమ నిర్వహణ శాఖలను జపాన్ పరిసాగుపద్ధతిని ప్రోత్సహించడానికి పూర్తిగా వినియోగించుకొంటాము- ఈ పద్ధతి క్రింద ఎకరానికి నగటున అరటన్ను ఎక్కువపంట పండింది-

పదాతిదళ దినం 1956
హైదరాబాద్, నవం 14

ఎడవ పదాతిదళ దినం ఈనెలవ తేదీన దేశవ్యాప్తంగా 1956 నవంబర్ 17 వ తేదీన జరుపబడగలదు. ఈనందర్భంలో నవంబరు 16 వ తేదీన దేశరక్షణమంత్రి ఆకాశవాణి ఢిల్లీకేంద్రంనుండి ప్రసంగించగలరు.

యువజనోత్సవాల ప్రాధాన్యం
శ్రీ కె. జి. సయ్యదైన్

విద్యా మంత్రిత్వశాఖవారి ఆధ్వర్యాన యింతవరకు మూడు సార్లు యువజనోత్సవాలు నిర్వహింపబడ్డాయి. ఈ రెండేళ్ళలో ఈ ఉత్సవాలు యువజనుల ఆదరాభిమానాలకు పాత్రమవడమే కాకుండా, యువజనులకు శిక్షణయిచ్చే అనేక సంస్థల మన్ననలను కూడా చూరగొన్నవి.

మన విద్యాసంస్థలలో చదువులు గ్రంథ పఠనకు మాత్రమే పరిమితమై ఉంటాయనీ, యువజనుల వ్యక్తిత్వాన్ని సర్వతోముఖంగా అవి అభివృద్ధి పరచడంలేదనీ, విద్యార్థులజీవితంలో అనేక రంగాలపై విజ్ఞానదీధితులు ప్రసరింపడంలేదని విమర్శించడం పరిపాటి- కాగా విద్యాసంస్థలలో లభ్యయినేతర కార్యకలాపాలు ఇటీవల విస్తృతి చెందడంతో పైవిమర్శ కొంతవరకు నిరాధారమైనదిగా పరిణమించింది- బాహ్యపరిస్థితులు అనుకూలంగా ఉన్నచోట్ల, ఉపాధ్యాయులు శ్రద్ధవహించే సంస్థలలోనూ విద్యార్థుల వ్యక్తిత్వాన్ని ప్రోది చేయడానికీ, వారి అభ్యాభి వ్యక్తీకరణకు తగు అవకాశాలు కల్పించడం జరుగుతున్నది.

అయితే అంతమాత్రంతో మన కార్యక్రమ తీరిపట్లుకాదు- ఇట్టి కార్యకలాపాలు అతి పరిమితమై క్రమంగా అవజ్ఞకు పాత్రంకాకుండా ఉండేట్టు చూడాలి.

ఇట్టి ఉత్సవాలను అడపాదడపా పెద్దఎత్తున నమంచితమైన వివిధ రీతులలో ఏర్పాటు చేయడం సముచితం.

ఏడాదికొకసారి జరిగే ఈ అంతర్విశ్వవిద్యాలయయువజనోత్సవాలు నృత్య, గేయ, నాటక, చర్చాకళా, కవితా రంగాలలో ప్రజ్ఞానిధులైన యువతీ యువకుల ప్రతిభనుకాస్తా పరపడడానికి కాక వారిస్వజనాత్మక శక్తులు నిర్మాణాత్మక మార్గాలలో ప్రసరించడానికి అవకాశం కల్పిస్తాయి. సానుభూతితో గ్రహణశీలతో ఉత్సవాలను ఏర్పాటు చేసినట్లయితే మన యువజనుల మనస్సులు, హృదయాలూ పంకరదారులు పట్టి పోకుండా ఋజుమార్గాన పనిచేయడానికి దోహదం కల్పించినట్లు అవుతుంది.

సమైక్యత
అయితే ఇట్టి ఉత్సవాల విలువ పాఠశాలల్లోనికీ మాత్రమే పరిమితమై ఉండకూడదు. దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసించే యువతీ యువకులు స్నేహపూర్వకమైన అనుబంధములతో, సౌహార్దపూరితమైన వాతావరణంలో సమావేశమై, భాషా శాస్త్ర భాషా సంబంధమైన భేదాలు ఎన్ని ఉన్నప్పటికీ, అంతరంగా తామంతా ఒకటేనన్న భావం అలవర్చుకోడానికి, ఈ ఉత్సవాలు అపూర్వమైన మహావకాశాన్ని కల్పిస్తాయి. పైవిశ్వాసాన్నవర్ధనకు సంఘర్షణకు కారణం కాకూడదనీ, అది సర్వతోముఖ సౌభాగ్యానికీ, సంపన్నతకూ సాధనమనీ, విద్యార్థులు ఈ ఉత్సవాలలో గుర్తించ గల్గుతారు.

ఈ పందలాది విద్యార్థులు కొంగ్రొత్త స్నేహసంబంధాలను ఏర్పరచుకొని మానవుల ఆరోగ్యసంబంధాలలోనిఆశ్చర్యతనూ, అంతరార్థాన్ని గుర్తించి తమ విశ్వవిద్యాలయాలకు తిరిగి వెళ్ళగలరు. సహకారతత్వానికీ దీక్షాబద్ధకంకణులు కాగలరని విశ్వసించవచ్చును. సంకుచిత మనస్తత్వాలకు క్రమశిక్షణ రాహిత్యానికి సాంఘిక దురాచారాలకు తావులేని ఉదారభావ ప్రపూరితమైన సహకారత నిర్మాణానికి వారు దోహదం చేయగలరని విశ్వసించవచ్చును. ఈ ఆశలు సార్థకంకావాలని ప్రార్థిద్దాం.

రెండు బిల్లులకు లోకసభ ఆమోదం
న్యూఢిల్లీ, నవంబరు 14

జాయింట్ సెలక్టుకమిటీ నివేదించిన విధంగా 1908 సివిల్ ప్రొసీజర్ కోడ్ సవరణ బిల్లును నేడుప్రారంభమైన లోకసభ ఆమోదించినది. రాజ్యాంగంలోని మార్పుల దృష్ట్యా సివిల్ జస్టిస్‌లో యిబ్బందులున్నా, ఖర్చును తగ్గించడానికి ఈబిల్లు ఉద్దేశిస్తున్నది. బిల్లుకు కొన్ని స్వల్ప సవరణలు ఆమోదించ బడినవి.

మణిపూర్ (కొండ ప్రాంతాల గ్రామ అధికారుల) బిల్లును కూడ సభ ఆమోదించినది, ఆతరువాతసభ రేపుఉదయం 11 గంటలకువాయిదా పడింది.

ఆంధ్రలో గ్రామీణ ధరలు
హైదరాబాద్, నవం 14

ఆంధ్రలోగల వివిధ కేంద్రాలలోని గ్రామీణ ధరల సూచీసంఖ్యలు 1956 సెప్టెంబరు నెలలో ఈ క్రింది విధంగా ఉన్నవి:-

(ప్రాతిపదిక:- 1936 జూన్ మాసాంతం—100)

సూచీ సంఖ్యలు కేంద్రం, జిల్లా	1956 అగస్టు	1956 సెప్టెంబరు
1. రెట్టంగి శ్రీకాకుళం	460	460
2. అడివివరం (విశాఖపట్నం)	449	455
3. అలమూరు (పశ్చిమ గోదావరి)	456	463
4. మాధవరం (కర్నూలు)	466	601

రెట్టంగి- సూచీ-460- సూచీసంఖ్య స్థిరంగావుంది.

ఆహారం దీపసామగ్రి, వస్త్రం, చిల్లరవస్తువుల వర్గాల సూచీసంఖ్యలు పడినవారీగా 510, 303, 215, 448 పాయింట్లవద్ద నిలిచి ఉన్నవి.

అడివివరం—సూచీ-455

12 పాయింట్ల పెరుగుదల

పప్పు, గంధపొడ్యాలు, మినుములు చేపలు, మాంసం, మిరపకాయలు, ఆవాలు, ఉల్లిగడ్డ, వెల్లం, నువ్వుల నూనె, ధరలు పెరిగిన కారణముగా ఆహారవర్గానికి సంబంధించిన సూచీ సంఖ్యలు 19 పాయింట్లుపెరుగుదలను సూచిస్తూ 462 పాయింట్లకు పెరిగినవి.

అగ్గిపెట్టెల ధర తగ్గిన కారణంగా దీపసామగ్రి వర్గానికి సంబంధించిన సూచీ సంఖ్యలు 219 పాయింట్లను అంటే 3 పాయింట్ల తగ్గుదలను సూచించాయి-

ధోవతులు, చీరెల ధరలు తగ్గినందు వలన వస్త్రాలవర్గానికి సంబంధించిన సూచీసంఖ్యలు 15 పాయింట్ల తగ్గుదలను సూచిస్తూ 400 పాయింట్లకు తగ్గినవి.

తమలపాకులు, పోకల ధరలు పడిపోయిన కారణంగా చిల్లర వస్తువుల వర్గానికి సంబంధించిన సూచీ సంఖ్యలు 555 పాయింట్లకు తగ్గి 11 పాయింట్ల తగ్గుదలను సూచించాయి.

అలమూరు- సూచీ- 463

7 పాయింట్ల పెరుగుదల.

పప్పు, చింతపండు, ఆవాలు, వెల్లుల్లి, వెల్లం, కొబ్బరినూనె ధరలు పెరిగినందువల్ల ఆహార వర్గానికి సంబంధించిన సూచీ సంఖ్యలు 502 పాయింట్లకు పెరిగి 9 పాయింట్ల పెరుగుదలను సూచించాయి-

కనులపాకులు, పొగాకు ధర పెరిగిన కారణంగా చిల్లర వస్తువుల వర్గానికి సంబంధించిన సూచీ సంఖ్యలు 415 పాయింట్లకు పెరిగి 8 పాయింట్ల పెరుగుదలను సూచించాయి.

దీప సామగ్రి, వస్త్రముల వర్గానికి సంబంధించిన సూచీ సంఖ్యలు పడినవారీగా 250, 322 పాయింట్ల వద్ద మార్పులేకుండా నిలిచివున్నాయి.

మాధవరం- సూచీ- 501 86 పాయింట్ల పెరుగుదల!

జొన్నలు, గంధపొడ్యాలు, సెనగలు, పెసలు, ఉప్పుధర పెరిగినకారణంగా ఆహార వర్గానికి సంబంధించిన సూచీ సంఖ్యలు 659 పాయింట్లకు పెరిగి 46 పాయింట్ల హెచ్చుదలను సూచించాయి.

క్షురకర్మ చార్జీలు పెరిగిన కారణంగా చిల్లరవర్గానికి సంబంధించిన సూచీసంఖ్యలు 414 పాయింట్లకు పెరిగి 8 పాయింట్ల పెరుగుదలను సూచించాయి,

దీప సామగ్రి, వస్త్రాల వర్గానికి సంబంధించిన సూచీ సంఖ్యలు పడినవారీగా 180, 294 పాయింట్ల వద్ద ఎట్టిమార్పు లేకుండా నిలిచినవి.

మంత్రి శ్రీ ఎం. నరసింగరావుగారి పర్యటన
హైదరాబాద్, నవంబర్ 14

నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో పర్యటనకై వెళ్ళిన రహదారులు, ఎక్సైజు మంత్రి శ్రీ ఎం. నరసింగరావు ఈ 12 వ తేదీ రాత్రి 9 గంటలకు నగరం చేరుకున్నారు. వారు తమ పర్యటనలో నల్లగొండ, ఇబ్రాహింపేట నాగార్జునసాగర్ అనకట్ట ప్రాంతం, దేవరకొండ, వారగుండ, జానపల్లి, కాండ్ర, కల్వకుర్తి, మహబూబ్‌నగర్ మొదలగు ప్రాంతాలను సందర్శించారు. వివిధ గ్రామాలలో మంత్రిగారికి ఘనస్వాగతమివ్వబడింది. వారు అనేక బహిరంగసభలలో ప్రసంగించారు.

బేడ్‌మింటన్ టోర్నమెంటు
ఉన్నిబంతి ఆటలపోటీలు
హైదరాబాద్, నవంబర్ 14

ఈ సాయంకాలము జ్యూనియర్ ఫైవ్స్ ఫైనల్‌మేచ్ జరిగి చెరియొక గేమ్ విజయముతో ఆట డ్రా గా ముగిసినది- ఇదేజట్లు 16 ఉదయం ఆడగలవు-

అఖిలభారత బేడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు మెహిదీపట్నం స్టేడియమ్ (యూసఫ్‌గూడ) లో 15 నవంబరు ఉదయం 7-30 నుంచి ప్రారంభం కానున్నవి. జయసేన్ క్లబ్—ఉస్మానియా బిల్లర్డ్స్‌బ్యాల్ మధ్య పోటీ ఉదయమున జరుగును-సాయంత్రం 4 గంటలనుంచి 6 వరకు ఆగాయానియర్—హైదరాబాదు ఫైవ్స్ క్లబ్బులమధ్య పోటీ జరుగుతుంది- ఇవిహైదరాబాదులోఉత్తమశ్రేణిజట్లు బయటినుంచి వచ్చి పోటీలలో పాల్గొనేజట్టులతో పిట్సయ్యాఫైవ్స్ మరియు రాజగోపాల్ ఫైవ్స్ 15 వ తేదీ సాయంత్రం ఇక్కడకు చేరి 16 ఉదయం ఆడగలవు- అభిరనంఖ్యలో ప్రజా బాహుళ్యము ఆటలను చూడగలందులకై ప్రవేశరుసుము స్వల్పముగానే నిర్ణయించబడినది-

డబుల్స్ ఫైనల్స్ 17 తేదీన- ఫైవ్స్ ఫైనల్స్18 న జరుగగలవు-

ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షపదవి
శ్రీ జె.వి. యే నిర్వహించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 14

శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో జరిగేతమ్ మంత్రిగా నియమించబడిన శ్రీ జె.వి- నర్సింగరావుగారి హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా కూడా ఉండనీయాలనికాంగ్రెసు అధిష్ఠానవర్గానికి రాయబారాలు వెళ్ళినవి. వచ్చే జనరల్ ఎన్నికలవరకు తమ ఏర్పాటును కాంగ్రెసు అధ్యక్షుడు ఆమోదించగలరని తెలుస్తున్నది-

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు, ఇరిగేషన్ పవర్ మంత్రిఅయిన శ్రీజె.వి.నర్సింగరావుగారు ఆరోగ్యం సరిగా లేనందున తన సుంటూరు పర్యటనను బాయిదా వేసుకొన్నారు-

బీదలకు చర్మాల బహూకరణ
హైదరాబాద్, నవంబర్ 14

నవంబర్ 11 వతేదీన శ్రీ వి. రామనర్సయ్య చాత్తాద వైష్ణవసంఘ ఉపాధ్యక్షుల అధ్యక్షతన కాచిగూడాలో జరిగిన కార్యవర్గ సమావేశములో బీద సహాయార్థమనుండి ఈ దినమువారికి ఉచితముగా చర్మాలు ఇవ్వబడినవి.

శ్రీమతి టి- పెరియమ్మగారు, శ్రీ యం. వెంకటనర్సమ్మగారు, శ్రీ కె ఎల్. నిర్మలాబాయిగారు, శ్రీ ఎస్. రంగనాయకమ్మగారు, శ్రీ యం. వెంకటనర్సమ్మగారు, ఇంకా అభ్యర్థన పత్రములు కార్యాలయమునకు పంపుటకు పర్దీయలను కోరబడినది. బీదవర్దీయలనహాయనిధి రూ పాయలు పూర్వపు నిలువ రు.65-0-0 శ్రీ॥శే॥ ఎన్. వెంకటస్వామిగారి చేర రు. 5-0-0; శ్రీ॥శే॥ టి. కృష్ణదాసుగారిచేర రు. 11-11-0 మొత్తము నిల్వనిధి రు 81-11 0.

నాల్గవ వార్షిక సర్వసభ్య సమావేశము తేదీ 23-12-56 ఆదివారము నాడు ఏర్పాటుచేయ నిర్ణయించబడినది. స్థలనిర్ణయము మరియు కార్యక్రమము పదాధికారులవర్గ సమావేశములో నిర్ణయించబడును.

జైన కళామయ ప్రదర్శనలు
నవంబర్ 25 నుండి
డిసెంబర్ 2వ తేదీవరకు

న్యూఢిల్లీ, నవంబరు 14

జైనమత కళల ప్రదర్శన ఇక్కడగల సప్రూహాన్‌లో జరుగును. ప్రదర్శనమునకు కేంద్ర ఖాద్య వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ ఎ. పి- జైన్ నవంబర్ 25వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు-

ప్రదర్శనలో హస్తలిఖిత కాళపత్ర గ్రంథాలు, స్వర్ణాక్షర లిఖిత శాస్త్రములు, అహింసాబోధక గ్రంథాలు, ఇంకా ఇతరత్రాగల కళాఖండాలు ప్రదర్శింప బడుతాయి. ప్రదర్శనశాల డిసెంబర్ 2వ తేదీ వరకు ఉంటుంది.

వెల్లుల్ల గ్రామచెరువు
హైదరాబాద్, నవంబర్ 14

సమాచార శాఖవారు క్రింది విధముగా తెలియజేస్తున్నారు.

1956 ఆగస్టు 10 వ తేదీ గోలకొండపత్రికలో శ్రీ టి. లింగయ్య వెల్లుల్ల గ్రామచెరువు పరిస్థితిని తెలుపుతూ ప్రాసిన లేఖ నుదరించి దర్యాప్తు చేయగా, ఆచెరువుకు గ్రామస్థుల సహాయ సహకారాలతోనూ ఎకరానికు రిపేర్ల ఖర్చు రు. 80-0 0 ఖర్చుతోను మరమ్మతులు చేయబడిందని తెలిసింది.

రాజభవనం వార్తలు
హైదరాబాద్, నవంబర్ 14

గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేదిగారు సమాచార సంఘం రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు, మునిసిపల్ కార్పొరేటర్ సయ్యద్ అహ్మదుల్లా ఖాద్రి, ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకట రావులను కలుసుకొన్నారు.

శ్రీమతి కనుం త్రివేదీ మిలటరీ సెక్రటరీలో కలసి అఖిలభారత పిల్లల దినోత్సవానికి ప్రారంభోత్సవంచేయడానికి అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనానికి వెళ్ళారు.

ప్రజల కోరికపై మరియొక పర్యాయము
రేపు సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల
అమియ చక్రవరి వారి "సీమ"
తా॥ నూతన్ (తారలలో శ్రేష్ఠుడు)- బాలరాజ్ సహాని- ప్రతిమాదేవి- సుందర్.
సంగీతము:- శంకర్ జైకిషన్.
(అగ్రగణ్య సంగీత దర్శకులలో ఒకడు)
మినర్వా — సికింద్రాబాద్
(Trupix) బి. యఫ్. డి. రిలీజ్.

రేపు సంయుక్త వారము.
దేశాయ్ ఫిల్మ్స్ వారి
"అలమర"
తా॥ చిత్ర- మారుతి- మిస్రో- దిల్‌జిత్- నిరంజన్.
నేటి నుండి
కృష్ణ తాజ్ మహల్ రహత్
హైదరాబాద్. మల్లేపల్లి. హైదరాబాద్.
17-11-56 నుండి న్యూ మదన్ టాకీస్ గుల్బర్గా.
(Trupix) గిరిష్ చిత్రా రిలీజ్.

12 వ సంయుక్త వారము.
ఎ. వి. ఎమ్. వారి
"చోరీ - చోరీ"
తా॥ నర్గిస్, రాజ్‌కపూర్, భగవాన్, జానీవాకర్.
ప్రభాత్ అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు, సా॥ 2-30 గంటలకు ప్రత్యేక మ్యాటినీలు.
వాహినీ వారి
'మల్లేశ్వరి'
[తెలుగు]
తారలు: ఎన్. టి. రామారావు, భానుమతి.
అశోక్ హైదరాబాద్. (Trupix)

14 వ సంయుక్త వారము.
మోహన్ సేగల్ వారి
'న్యూఢిల్లీ'
లిబర్టి రాయల్
హైదరాబాద్. హైదరాబాద్.
Trupix శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్-

5 వ మహత్తర వారము.
ముక్తి ఫిల్మ్స్‌వారి
"సతీ నాగకన్య"
తారలు: నిరుపరాయ్, మన్‌హర్ దేశాయ్, ఎస్.ఎన్.త్రిపాఠి, బాబురాజి, కైలాస్ మహీపాల్.
దిల్‌షాద్ చిత్రా
హైదరాబాదు. సికింద్రాబాదు.

Edited, Printed & Published by N. Narothem Reddy M.A. at the Golkonda Publications Ltd. Hyderabad